


రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహార్
ఉ॥ 05 : 02




## యాదాద్రిలో
# భక్తుల రద్దీ..
సౌకర్యాలు లేక ఇక్కట్లు

16లో...


# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 24, మార్చి 2024 — 16 పేజీలు






## బూత్ స్థాయిలో
ఒక్కొక్క కమిటీలో ఐదుగురు సభ్యులు

# సమన్వయ కమిటీలు

- అభ్యర్థులు గెలుపునకు వ్యూహాత్మకంగా ముందుకు
- అభ్యర్థుల ఎంపికకు కసరత్తు

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుంది. ఇప్పటికే ఆరు గ్యారెంటీలతో ర్ట్రాష ప్రభుత్వం ఎన్నికల బరిలోకి దిగేందుకు సమాయత్తం అయ్యింది. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాలు, 25 హామీలతో మ్యానిఫెస్టోను సిద్ధం చేసి ప్రజల ముందుకు వెళ్ళేందుకు సన్నద్ధం అయ్యింది. కులగణన కూడా చేపడతామని కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. వివిధ రకాల హామీలతో ప్రజల ముందుకు వెళ్ళి లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. మరో అడుగు ముందుకు వేసి లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బూత్ స్థాయిల్లో కమిటీలను నియమించాలని నిర్ణయానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వచ్చింది.

2వ పేజీలో...

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి




పెద్దవూర, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన పెద్దవూర మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన పల్లవల కార్తీక్(18), తన స్నేహితుడు అయిన నూకం అఖిల్ ఇద్దరు కలిసి సాయంత్రం పూట నాగార్జునసాగర్ నుండి తమ బజాజ్ ప్లాటినా బండిపై బయలుదేరారు.

2లో...



ఎండ తీవ్రత తట్టుకోలేక పరుగులు పెడుతున్న భక్తులు

## యాదాద్రిలో ఎండ తీవ్రతకు
# భక్తుల ఇబ్బంది
ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు స్వామివారి దర్శన అనంతరం పశ్చిమ రాజగోపురం గుండా ఆలయ బయటకు వచ్చే భక్తులకు ఎండ తీవ్రతతో కాళ్ళు కాలకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో చలవ పందిర్లు లేకపోవడంతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న ఎండలకి కాళ్ల కాలుతుండడంతో తట్టుకోలేక పరుగులు పెడుతూ భక్తుల ఇబ్బంది పడుతున్నారు.

2లో...

## ఎట్టకేలకు తెర దించిన
# బీఆర్ఎస్
ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేష్



భువనగిరి, ప్రభాతవార్త : ఎట్టకేలకు భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా క్యామ మల్లేష్‌ను బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. గత కొంతకాలంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి స్థానాన్ని ప్రకటించేందుకు బీఆర్ఎస్ అధిష్టానం నాంచుడు ధోరణి అవలంభిస్తున్న ఎట్టకేలకు కురుమ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్‌ను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించి గత కొన్ని రోజులుగా ఉత్కంఠకు తెరదించారు. వాస్తవంగా క్యామ మల్లేష్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి నవంబర్ 25, 2018న ఆ పార్టీకి రాజీనామా చేసి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

2లో...

# బూత్ స్థాయిలో సమన్వయ కమిటీలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ స్థాయిల్లో మూడంచెలుగా పార్టీ సమన్వయ కమిటీలను నియమించేందుకు నిర్ణయించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు తీసుకున్న నిర్ణయం లోక్‌సభ ఎన్నికల్లో ప్రయోజనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. బూత్ స్థాయిల్లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తే అభ్యర్థుల గెలుపుకై ప్రత్యేక దృష్టి సారించవచ్చునని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. లోక్‌సభ నియోజకవర్గ స్థాయి కమిటీల్లో ఏఐసీసీ పరిశీలకులతో పాటు స్థానికంగా పార్టీ ముఖ్యులు, సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్యే, పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతి మండలం నుంచి ముఖ్య నేతలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు. పార్టీల్లో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న వారికి ఈ కమిటీల్లో సభ్యులుగా అవకాశం కల్పించనున్నారు. ఒక్కొక్క కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. ఈ ఐదుగురు పోలింగ్ జరిగేంతవరకు ఆయా గ్రామాల్లో ప్రధాన భూమిక వహించనున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా ముందుకు వెళ్ళాలో అనే అంశాలపై చర్చించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో లోక్‌సభ అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కమిటీల ఏర్పాటుకు ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు కసరత్తులు ప్రారంభించారు. పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసే బూత్ కమిటీ సభ్యులకు రానున్న రోజుల్లో రాజకీయ భవిష్యత్తును కల్పిస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చింది. త్వరలో నియమించే ఇందిరమ్మ కమిటీలో కూడా వారికే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తీర్మానించారు. మూడంచెల వ్యూహంతో ఎన్నికల్లో గెలుపొంది సత్తా చాటేందుకు కాంగ్రెస్ అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఒకటి, రెండు రోజుల్లో బూత్ స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. ఏఐసీసీ ప్రకటించిన మ్యానిఫెస్టోను సైతం ప్రజల ముందు ఉంచి గెలుపొందేందుకు ప్రణాళిక బద్ధంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే పార్టీలోకి చేరికలపై దృష్టి సారించారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గేట్లు తెరవడంతో కాంగ్రెస్‌లోకి స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కండువాలను కప్పుకుంటున్నారు. పలు చోట్ల ఈ చేరికలను కొందరు కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకిస్తున్నప్పటికి ఎన్నికల దృష్ట్యా తప్పడం లేదు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి నష్టం జరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా పార్టీలోకి చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి నుంచి పనిచేస్తున్న వారిని విస్మరించడం పట్ల అసంతృప్తి పెరుగుతుంది. గ్రామస్థాయి నుంచి వివిధ స్థాయిల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. పలు పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవద్దని కుండ బద్దలు కొట్టి చెప్తున్నారు. అయినప్పటికి ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తప్పని పరిస్థితుల్లో వివిధ పార్టీలలోని నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించక తప్పడం లేదు. సర్దిచెప్పి చేరికలను కొనసాగిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటికి మరి కొంతమంది పార్టీల్లో చేరేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో నల్గొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. భువనగిరిపై నేటికి కసరత్తు కొనసాగుతుంది. కాంగ్రెస్ అధిష్టానం భువనగిరి టిక్కెట్ ఎవరికి ఇవ్వాలనే అంశంపై తర్జన, బర్జన చేస్తుంది. భువనగిరి ఎంపీ స్థానంపై టిక్కెట్ ఖరారులో ఉత్కంఠ నెలకొంది. టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మీలు, ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరగగా టిక్కెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరలేదని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్ ఇస్తారా అనేది చర్చనీయాంశం అయ్యింది. గెలిచే అభ్యర్థికే టిక్కెట్ ఇస్తామని జిల్లా మంత్రి పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో భువనగిరి లోక్‌సభ అభ్యర్థి టిక్కెట్‌ను ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి స్థానాన్ని బీసీకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కూడా బీసీలకు కేటాయిస్తే బాగుంటుందని ఆలోచిస్తుంది. బీసీ సామాజిక వర్గం కూడా బలంగా ఉన్న నేపథ్యంలో గెలుపొందాలంటే బీసీలకు ఇవ్వాలని పలువురు బీసీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. అధిష్టానంపై ఒత్తిడి పెరగడంతో అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. బీఆర్ఎస్ కూడా నల్గొండ భువనగిరి అభ్యర్థుల ప్రకటనపై దృష్టి సారించింది. వామపక్షాలు మాత్రం ఈ రెండు నియోజకవర్గాలలో పోటీ చేసే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ పార్టీలో పొత్తు కుదరకపోవడంతో వామపక్షాలు అయినా సీపీఐయం, సీపీఐ ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో అభ్యర్థుల ఎంపికపై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఎట్టకేలకు తెర దించిన బీఆర్ఎస్



మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా భువనగిరి పార్లమెంట్ స్థానంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు అధికంగా ఉండడంతో పాటు బీసీ ఓట్లు ప్రభావితం చేసే అవకాశాలు ఉండడంతో బీఆర్ఎస్ నేతలు అనేక ఒడపోతల నడుమ క్యామ మల్లేష్‌ను అధికారికంగా భువనగిరి పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించారు. వాస్తవంగా గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటికి భువనగిరి పార్లమెంట్ స్థానంలో ఎమ్మెల్యే స్థానాలు కోల్పోయినప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేసిన తరహాలోనే బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించాలంటే సామాజిక సమీకరణలో చేసినట్లు ప్రచారం సాగుతుంది. ఇదిలా ఉండగా బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించగా .. ప్రచారంలో దూసుకుపోతున్నప్పటికి అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌కు బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రాతినిధ్యం లభించే అవకాశాలు ఉన్నట్లు జరిగిన ప్రచారానికి భిన్నంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు క్యామ మల్లేష్‌ను ప్రకటించడంతో కొంత సందిగ్ధత నెలకొంది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

మొదటి పేజీ తరువాయి

పెద్దవూరకు వస్తుండగా సుమారు రాత్రి 8.30గంటల సమయంలో వారు పెద్దవూర మండలంలోని నాయనవానికుంట స్టేజీ వద్దకు వచ్చే సరికి అదే సమయంలో పెద్దవూర వైపు నుండి నాయనవానికుంట గ్రామ వైపు వెళ్లుతున్న ట్రాక్టర్ నడుపుతున్న కూనరెడ్డి నరేందర్‌రెడ్డి అను అతను ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా మలుపు తిప్పి కార్తీక్, అఖిల్ మోటార్ సైకిల్‌ను ఢీకొనడం జరిగింది. అట్టి ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైయ్యాయి. అఖిల్ అక్కడికక్కడే చనిపోయారని, కార్తీక్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్య రాత్రి చనిపోయారని తెలిపారు. మృతులు ఇద్దరు నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేశారు. కార్తీక్ తండ్రి ఏడుకొండల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# యాదాద్రిలో ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న భక్తులు



మొదటి పేజీ తరువాయి

యితే కొండపైన ఆలయ పునర్నిర్మాణం అయినప్పటి నుంచి ఇప్పటివరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ముఖ్యంగా త్రాగునీరు ఎండాకాలంలో ఎక్కడికి అక్కడ క్యూలైన్‌లలో ఆలయ పరిసర ప్రాంతాలలో త్రాగునీటి సదుపాయాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా రానున్న రోజులు ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుండడంతో ఆలయ పరిసర ప్రాంతాలను చలువ పందిర్లు ఏర్పాటు చేసి భక్తులకు వచ్చే ఎండాకాలం సెలవులు ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శించుకునే విధంగా కొండపైన ఏర్పాటు చేయవలసిందిగా ఆలయ అధికారులను భక్తులు కోరుతున్నారు. గత సంవత్సరంలో ఎన్నో మార్లు ఆలయ అధికారుల దృష్టికి చలువ పందిర్ల విషయంలో తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో గత సంవత్సరం ఎండల్లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం అందరికీ తెలిసిన విషయమే అప్పటికీ ఎన్నో పేపర్లలో, ఛానల్‌లో ఈ వార్తలు ప్రచురించినప్పటికీ ఆలయ అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడం భక్తులు చాలా ఇబ్బంది పడ్డారు. అయితే ఇప్పుడు గత ప్రభుత్వ మారింది. అలాగే కొండపైన ఈవో కూడా మారడంతో ఈసారైనా భక్తుల కోసం కనీస వసతులు త్రాగునీటి సౌకర్యం చలువ పందిర్లు ఏర్పాటు త్వరగా చేసి ఈ వేసవి నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వాన్ని, ఆలయ అధికారులని భక్తులు కోరుచున్నారు. ఏ మేరకు కనీసం ఏ వేసవి కాలంలో అయినా భక్తులకు సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం అవుతారో చూడాల్సి ఉంది.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక: ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కండ్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, ఖలీల్, మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, ఎండీ బాబా, ఖాసీం, సలీం, అషు, షరీఫ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలి

## వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత

ప్రభాతవార్త సూర్యాపేట: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు ఆవశ్యకత వాల్ పోస్టర్, ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం లాగిన్ నందు ట్యాంక్ ట్రాన్సాక్షన్ మానిటరింగ్ సెల్‌ను, ఎల్‌డీఎం బాపూజీ, జెడ్‌పి సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

*చౌటుప్పల్, మార్చి 23 ప్రభాతవార్త*

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడో సారి మోడీ ప్రధానమంత్రిని చేయడం కోసం ముందుకు సాగాలని బిజెపి మున్సిపల్ కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 6వ, 15వ వార్డుల్లో నూతన బూత్ కమిటీల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా బూతులకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. 47వ బూత్ కమిటీ అధ్యక్షునిగా కడ్తాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చీకూరి సాయిరాంలు ఎన్నికయ్యారు. 52వ బూత్ కమిటీ అధ్యక్షులుగా సిలివేరు సురేష్, ప్రధాన కార్యదర్శిగా బడేటి వెంకటేశంలు ఎన్నికయ్యారు. 26వ బూత్ కమిటీ అధ్యక్షునిగా వంగాల రమాకాంత్‌గౌడ్, 42వ బూత్ అధ్యక్షునిగా అన్నెమోని రాజేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగులయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు ఆలె చిరంజీవి, చీకూరి వెంకటేశం, సీనియర్ నాయకులు కాసుల వెకంటేశం, నవీన్, యాస లింగారెడ్డి, జెల్లా సాయి, శివ, కంచర్ల వెంకట్‌రెడ్డి,



ప్రవీణ్‌కుమర్, వెంకటేశం, సామల హరినాథ్, రోహిత్, బత్తుల జనార్ధన్, చీకూరి ప్రభాకర్, ముమ్మడి శివ, తూర్పునూరి లక్ష్మణ్, బత్తుల రాజశేఖర్, సిలివేరు సత్యనారాయణ, అరిగె ఆనంద్, సిలివేరు రవికుమార్, శ్రీనివాస్, కృష్ణ, వి.శివ, సిహెచ్.వినోద్, కె.శ్రీను, ఆర్.మల్లేశం తదితరులున్నారు.

# విద్యను వ్యాపారంగా చూడకుండా నాణ్యమైన విద్యను అందించాలి

**: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు**



**చౌటుప్పల్, మార్చి 23 ప్రభాతవార్త** విద్యను వ్యాపారం మయం చేయకుండా సేవా దృక్పదంతో వ్యవహారించి నాణ్యమైన విద్యను అందించేందుకు పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని మార్కండేయ నగర్‌లోని గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 13వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే ఉత్తమ క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందించడంతోనే భావి భారత పౌరులుగా ఎదిగేతుందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, పంతంగి మాజీ సర్పంచు బాతరాజు సత్యం, బత్తుల శంకర్, నాయకులు గోశిక వినయ్, గుర్రం పాండుగంరం, పాఠశాల ప్రిన్సిపల్ చిందం గణేష్, కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలానీ, మనోహర్, సరోజ, అక్షిత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, మార్చి 23 ప్రభాతవార్త*

దేశ స్వాతంత్ర్యం కోసం చిన్నతనంలోనే ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం యువత పాటుపడాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్, మున్సిపల్ అధ్యక్షులు దేప రాజు, కార్యదర్శి ఎండి.ఖయ్యూంలు అన్నారు. బగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను చౌటుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి చరిత్రను వక్రీకరించి వీర యోధుల చరిత్రలను తప్పుగా ప్రచారం చేస్తుందన్నారు. అనంతరం స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు యానాల రాజశేఖర్‌రెడ్డి, ఎండి.ఖాసీం, మొగుదాల గణేష్, బండారు నర్సింహా, తడక మోహన్, ఉష్కాగుల రమేష్, ఆకుల ధర్మయ్య, సాతిరి మనోజ్‌కుమార్, దాసరి ప్రకాష్, పల్లె శివకుమార్, కిరణ్ నాయక్, మహేష్, ఫరాన్, మధు, అజాం తదితరులున్నారు.



# భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 23:*



స్వాతంత్ర్యం సమరయోధులు, దేశ భక్తులు షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ప్రాణ త్యాం ఈనాటి యువతారానికి స్ఫూర్ధి దాయకమని పీఅర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. శనివారం హాలియా బస్టాండ్ సమీపంలో పీఅర్‌టీయు టీఎస్ అధ్వర్యంలో 93వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బారి నుండి భారతదేశ స్వాతంత్ర్య కోసం ధర్మ సాహసాలతో అత్మబలిదానాలు చేసిన గొప్ప అదర్శమైన దేశ భక్తులు, భారతమాత ముద్దబిడ్డలు, వారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మేదరి దేవేందర్, జిల్లా నాయకులు కన్మంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, మెక్క పరుశురాంగౌడ్, నందాస్ దుర్గాప్రసాద్, డాక్టర్ కత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**: డిపిఓ ఎన్.శోభారాణి**

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త*



జుగామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.శోభారాణి కోరారు. బీబీనగర్ మండల కేంద్రంతో పాటు రహీంఖాన్‌గూఐడ, రాఘవాపురం గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాయలను సందర్శించారు. అదికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగుఈనటి సమస్య లేకుండా అదికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో శిలాఫలకాలను బట్టలు చుట్టి మూసి వేసిన పనులను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎఈ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# పిల్లలకు రోజువారి సమతుల ఆహారం అందజేయాలి

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 23:*



పిల్లలకు రోజువారి సమతుల అహారం అందజేయడం వల్ల పోషణ స్థితి మెరుగవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదవి అన్నారు. శనివారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల, హాలియా సెక్టార్ పరిధిలోని అలీనగర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి పోషణ స్థాయిని మెరుగు పరచడానికి తల్లులకు అవగాహనకల్పించారు. అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, అకుకూరలు కూరగయాలు, పండ్లు, పిండి పదార్థాలు మాంస కృతులు ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణ స్థితి మెరుగు వతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3-6 సంవత్సరాల లోపు పిల్లలని పంపించాలని, పోషక అహారంతో పాటు అటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీకి సీమంతం చేసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎమ్ రమాదేవి, టీచర్స్ మహేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్స్ ఫర్జానా, హెల్పర్ మంగమ్మ, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సర్‌సీవీ రామన్ టాలెంట్ టెస్ట్‌లో వీఎస్‌అర్ విద్యార్థుల ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 23:*



జనవరి 27వ తేదీన నిర్వహించిన (సుచిర్ ఇండియా పౌండేషన్) సర్‌సీవీ రామాన్ టాలెంట్ టెస్ట్ ఫలితాల్లో హాలియా మున్సిపాలిటీలోని వీఎస్‌అర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో 9వ తరగతి విద్యార్థి దాసరి రామాంజనేయులు రాష్ట్ర 2వ ర్యాంకు, జిల్లా స్థాయిలో ఎస్.రీనా 9వ, పి.మానస, ఎస్.కిర్తీన 8వ, అర్.నవ్యశ్రీ, కె.సింధు 7వ, బి.లోహిత్‌రెడ్డి, జి. మణిశ్వర్ 6వ, ఈ.సాత్విక్, పి.నందిత 5వ, ఈ.దీక్షిత, పి.కొమలి 4వ, మణిదీప్, శిరీష 3వ తరగతిలు జిల్లా స్థాయిలో ర్యాంకులను సాధించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య, ఉపాధ్యాయులు కె.సునీల్‌కుమార్, సాయికుమార్‌రెడ్డి, జానయ్య, సాయికుమార్, నగేష్, అశ్వినిలు అభినందించారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 23 ప్రభాతవార్త*



భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను నారాయణపురంలో సిపిఐ మండల కమిటీ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో చిలువేరు అంజయ్య, పల్లె మల్లారెడ్డి, కొండూరు వెంకటేశం, ముత్యాల అంజయ్య, గడ్డం యాదగిరి, పందుల యాదగిరి, బీమనపల్లి గాలయ్య, ఈద మల్లయ్య, సింగపంగ రమేష్, చిలువేరు రమేష్, మొగుదాల సత్తయ్య, పల్లె రాములు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



# త్రాగునీటి నివారణ చర్యలు తీసుకోవాలి

నడిగూడెం,మార్చి23,(ప్రభాతవార్త :

ఈ వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు అందిచాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో బోరింగ్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. త్రాగునీటి సమస్య ఉంటే గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. వైద్యఆరోగ్యశాఖలో సీజనల్ వ్యాధుల దృష్ట్యా అధికారులు, సిబ్బంది, వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్ అన్నారు. రాజకీయ పక్షాల ఫ్లెక్సీలు ఉంటే తొలగించాలని




ఎన్నికల నిబంధనలను ఉల్లంగించవద్దని సూచించారు. పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. సభ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాజాల కవిత నాగరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్,ఎంపీటీసీ నర్సి రెడ్డి, గార్లపాటి మాలతి, శ్రీనివాసరెడ్డి, గుండు శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం,మార్చి23, (ప్రభాతవార్త :



గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి ఏ.కుమారస్వామి అన్నారు. నడిగూడెం పశువైద్య శాలను శనివారం తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులంతా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం బృందాలు గ్రామాలకు వెళ్ళి పశువులకు టీకాలు వేయాలన్నారు. గోపాలమిత్రలు, గోపాలమైత్రి, పశుమైత్రిలు కార్యక్రమంలో పాల్గొనకపోతే విధుల నుంచి తొలగిస్తామని అన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయని పశువులకు వ్యాధి సోకి జ్వరం గిట్టలు, నోట్లో పుండ్లు ఏర్పడి మేత మేయక చనిపోతాయన్నారు. పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. పాలు, మాంసం, ఉత్పత్తులు, ఎగుమతులు, విదేశాలకు తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి మరమ్మత్తులకు, మరుగుదొడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, పలు సమస్యలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్య క్రమంలో డా.పెంటయ్య, అఖిల, రవికుమార్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాదానికి, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త:

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగా టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామ నరసయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం ప్రజలందరూ సమానత్వపు జీవితం జీవించాలని, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవులు అన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో యువతరం దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద బీజేపీ ఫాసిస్టు నరేంద్ర మోడీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. భగత్ సింగ్ అతి చిన్న



వయసులోని పోరాట పటిమను అలవర్చుకొని స్వతంత్ర ఉద్యమంలో పోరాడి ఉరితాడు ముద్దాడి అమరుడయ్యాడు. వారి స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలన్నారు. విద్యారంగంలో ఉన్న అనేక రకాల సమస్యలపై ఉద్యమించి సాధించుకోవాలన్నారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని తప్ప తగ్గే పరిస్థితి లేదు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు, కేఆర్ఆర్ లెక్చరర్ సైదులు పాల్గొని మాట్లాడారు. కేఆర్ఆర్ కళాశాల ముఖద్వారంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు వీరబాబు, మహేష్, నవీన్, రమ్య, రేణుక, జ్యోతి, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి : ఎంపిపి

మునగాల ప్రభాతవార్త:

అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ ఎలక బిందు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి పనులకు తగిన ప్రతిపాదనలు పంపి పనులు చేపట్టాలన్నారు. ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా మండల అభివృద్ధి కృషి చేయాలి అన్నారు. అనంతరం వివిధ శాఖల నిర్వహించిన పనుల నివేదికను చదివి వినిపించారు. తొలుత ప్రతినిధులకు అధికారులు అలాంటి సమాచారం అందించడం లేదని, గౌరవించడం లేదని అధికారులపై విరుచుకుపడ్డారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,



వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుజ్జి పాపయ్య, ఎంపీటీసీలు ఉప్పల రజిత, కాసర్ల కల్పన, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎపీఓ భూపాల్ రెడ్డి, ఏవో అనిల్‌కుమార్, పిఆర్ఏఈ రాము, ఎంపీ ఎం వెంకన్న, పలు గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలు ఆదర్శం కావాలి

నడిగూడెం, మార్చి23, (ప్రభాతవార్త :



భగత్‌సింగ పోరాటాలు నేటి యువతకు ఆదర్శం కావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు మండల కేంద్రమైన నడిగూడెం లో శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ .. దేశంలో పేదరికం, నిరుద్యోగం, అసమానతలు లేని నవసమాజం కోసం కృషి చేయడమే భగత్‌సింగ్‌కు ఘనమైన నివాళి అని అన్నారు. భగత్‌సింగ్ త్యాగాలు నేటి వరకు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా యువతను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బ్రహ్మయ్య, రాంబాబు, వినోద్, ఉపేందర్, చంటి, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్ష

నడిగూడెం, మార్చి23,(ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం 10వ తరగతి గణిత శాస్త్ర పరీక్ష ప్రశాంతంగా జరిగింది. గురుకుల పాఠశాల కేంద్రంలో 141 మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసింది. విద్యార్థుల హాజరు శాతాన్ని పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్లు ధనవిజయలక్ష్మి, శోభన్‌బాబు, డిపార్టు మెంటల్ ఆఫీసర్లు రాములు, నాగరాజు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


నడిగూడెం,మార్చి23, (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో రెండు గంటల పాటు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సైదా తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

మునగాల ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన రాయల శేషు అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో రూ.25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేశారు. శనివారం వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, రాయల శేషుకు చెక్కును అందేశారు.



## నాసా స్పేస్ కాంటెస్ట్‌లో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

*నల్లగొండ, విద్యావిభాగం, మార్చి 23, ప్రభాతవార్త:-*



నాసా వారు నిర్వహించిన స్పేస్ కాంటెస్ట్‌లో తమ పాఠశాలకు చెందిన మొత్తం 34 మంది విద్యార్థులు (నాసా) నుండి ప్రశంశా ప్రతాలు మరియు బహుమతులు గెలుపొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అశోక్ కుమార్ తెలియజేశారు. తమ పాఠశాలలో చదువుతున్న 8వ మరియు 9వ తరగతుల విద్యార్థులు మొత్తం నాలుగు గ్రూపులుగా విడిపోయి 4 నెలలపాటు జరిగిన ఈ స్పేస్ కాంటెస్ట్‌లో మొత్తం నాలుగు ప్రాజెక్టులు 1). ఎర్త్ అబ్జర్వేషన్ సిస్టమ్, 2). రాకెట్ సైన్స్ సోల్యూషన్స్, 3). సెలిస్టియల్ జర్నీస్ మరియు 4). సైన్స్ ఇన్ ఫ్యూచర్ టాపిక్స్ మీద విద్యార్థులు వారి రీచెర్చ్‌ను నాసాకు పంపించడం జరిగింది. ఈ నాసా సైన్స్ ప్రాజెక్ట్ రూపొందించడంలో సైన్స్ ఉపాధ్యాయులు గైడుగా వ్యవహరించారని ప్రిన్సిపల్ తెలియజేశారు. మొత్తం 34 మంది విద్యార్థులు వివిధ అంశాలలో నాసా వారిచే సత్కరించబడ్డారు అని ఇది తమ పాఠశాలకు ఎంతో గర్వకారణంగా ఉందని పాఠవాల యాజమాన్యం తెలియజేశారు. ఈ గొప్ప విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పోషకాహారంతోనే ఆరోగ్య సమాజం

*చిట్యాల రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:*



పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, ఆకుకూరలు, రాగిజావ, కొర్రలు, జొన్నలు, తదితర చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, తల్లులకు చిరుధాన్యాలు, పోషక విలువలున్న ఆహారంపై అవగాహన కల్పించారు. పోషక పదార్థాల ప్రయోజనాలను, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.ఉదయ్, అంగన్వాడీ టీచర్లు, ఆయా, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జర్నలిస్టులకు సన్మానం

**దేవరకొండ, మార్చి 23, ప్రభాతవార్త:** జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శనివారం పట్టణంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జర్నలిస్టులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారికి ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం, సంఘం నాయకులు పంగనూరు లింగయ్య, సొల్లేటి భాస్కరచారి, బోయ పల్లి శ్రీనివాస్‌గౌడ్, నాగయ్య, కృష్ణచారి, ఎండి అబ్దుల్ కలాం, శ్రీనివాస యాదవ్, జర్నలిస్టులు ఉన్నారు.



## డిగ్రీ గురుకుల కళాశాలలో 2024 25 ప్రవేశ పరీక్షకు ఏప్రిల్ 12 చివరి తేది

*నాగార్జునసాగర్, మార్చి 23, ప్రభాతవార్త:*



తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలలో 2024 25 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష చివరి తేది ఏప్రిల్ 12 అని నాగార్జునసాగర్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర చారి విలేకరులకు తెలిపారు. ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన వారు ఇంటర్ ద్వితీయ సంవత్సరము పరీక్షలు రాసినవారు ఈ గురుకులలో ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఏప్రిల్ 12 చివరి తేది కాగా వ్రాత పరీక్ష ఏప్రిల్ 28వ తేదిన జరుగుతుందని తెలిపారు. టిజి ఆర్డీసి సెట్ 2024 25 ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, గిరిజన డిగ్రీ కళాశాల, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందవచ్చునని తెలిపారు.

## వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*నాగార్జునసాగర్, మార్చి 23, ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఆయనతో వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, ఈర్ల రామకృష్ణ, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, వినయ్, ఖాసీం, తేజ, శివ, తదితరులు ఉన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

*దేవరకొండ, మార్చి 23, ప్రభాతవార్త:*




భగత్‌సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. దేశం కోసం 23ఏళ్ళ వయస్సులోనే ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ భారతరత్న గౌరవాన్ని కల్పిస్తూ భగత్ సింగ్ భారతరత్న గౌరవాన్ని కల్పిస్తూ భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. అలాగే ఉచిత విద్య, వైద్యం, ఉపాది కల్పన పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్పొరేట్ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న విద్యార్థుల ఒత్తిడి చదువుల నుండి దూరం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఎఫ్ఐ నాయకులు అర్జున్, తరుణ్, దేవేందర్, అవినాష్, గణేష్, మహేష్, రామాంజనేయులు, అజయ్, సిద్ధు, మురళి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*పాలకవీడు మార్చి 23 ప్రభాతవార్త*

పాలకవీడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బొత్తలపాలెం ఫీడర్ లైన్‌కు అల్లుకున్న చెత్తను తొలగించడానికి ఆదివారం సాయంత్రం 4గం. నుండి 6గం.వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ బాణోతు నరసింహనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్‌పరిధిలోని బొత్తలపాలెం, బుడ్డతండా గ్రామానికి అంతరాయం ఉంటుందన్నారు.

## దేవాలయం ముందు ఉన్న మాంసాహార దుకాణాలను వెంటనే మూసివేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ముందు ఉన్న కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్వహిస్తున్న మాంసాహార దుకాణాలను వెంటనే మూసివేసి భక్తుల మనోభావాలకు భంగం కలుగకుండా మతసామరస్యాన్ని కాపాడాలని నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు సంబంధిత అధికారులైన నార్కట్‌పలిల గ్రామ పంచాయితీ కార్యదర్శి, స్థానిక ఎస్సైలకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 పంచాయిత రాజ్ చట్టం ప్రకారం గుడులకు , బడులకు మసీదులకు గురుద్వారాలకు కనసం 150 మీటర్ల లోపు మాంసాహార దుకాణాలు మద్యపాన దుకాణాలు ఉండకూడదని తెలిపారు. ఈ నిబంధనల మేరకు గత రెండు నెలల క్రితమే పంచాయితీ అధికారులు నోటీసులు అందించనప్పటికీ వారి ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. సదరు దుకాణాలను గ్రామ పంచాయితీకి సంబంధించిన స్థలంలో అక్రమంగ ఆనిర్వహిస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పుడు మళ్ళీ దుకాణాలను తెరిచి భక్తుల మనక్షబావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి వ్యాపారస్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేదంటే గ్రామ పంచాయితీ ముందు ప్రజల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి వచ్చి పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

## భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము

*డిండి,మార్చి 23,ప్రభాతవార్త*



స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం స్థానిక డిండి మండలం సిపిఐ ప్రజాభవన్ నందు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్‌కుమార్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు. నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణత్యాగాలు చేసిన ారిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరిస్తూ కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. యువత భవిష్యత్ తరాలకోసం స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని, అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందన్నారు. ,ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి దేశంలోని యువతను మోసం చేశారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని యువతకు పిలుపునిచ్చారు. దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని, అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్ చెరుకుపల్లి కార్యదర్శి నాయక్ మధు, హనుమంతు, యుఎస్ఎఫ్ఐ డిండి మండలం అధ్యక్షులు మహ్మద్ మహమూద్, వెంకటేష్, అంజి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ

...ఒకరు మృతి



చింతపల్లి,23మార్చి,(ప్రభాతవార్త:

ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరి హత్యకు దారి తీసిన సంఘటన చింతపల్లి మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తీదేడు గ్రామంలో గత కొంత కాలంగా సంపంగి ఎల్లయ్య, సంపంగి కోటేష్, ఆలకుంట్ల రాజు గ్రామంలో ఒకే దగ్గర నివాసం ఉంటూ బండలు, కంకర కొట్టి జీవనం సాగిస్తున్నారు. కాగా వారు చేసే పనివద్ద సంపంగి కోటేష్‌కు,ఆలకుంట్ల రాజుకు శుక్రవారం ఘర్షణ పడ్డారు.దీంతో ఆ విషయంపై రాజును ప్రశ్నించేందుకు గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న దావఖానా సమీపంలో మాట్లాడుతుండగా, పక్కనే ఉన్న కోటేష్ తండ్రి సంపంగి ఎల్లయ్య కొపోద్రిక్తుడై తన చేతిలో ఉన్న కర్రతో రాజు తలపై బలంగా కొట్టాడు.దీంతో రాజు స్పృహతప్పి కిందపడగా, అంతటితో ఆగకుండా రాజు బండరాయితో కాళ్లపై మోదడంతో తీవ్ర రక్త స్రావమై రాజు(35) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ,ఒక కూతురు, ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారు. సంఘటన విషయం తెలుసుకున్న దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, నాంపల్లి సిఐ నవీన్‌కుమార్ , చింతపల్లి ఎస్ఐ బి. యాదయ్యలు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.రాజు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి,మృతుడి భార్య దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసుకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి వినూత్న ప్రయోగం

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త

విద్యార్థులను వ్యాపారవేత్తలుగా తీర్చిద్దే వినూత్న కార్యక్రమానికి మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది.విద్యార్థులు తమ ఐచ్ఛిక అంశాలలో దాగి ఉన్న వ్యాపార అవకాశాలు అందుకు తగు నైపుణ్యాలను అందించే కార్య కమంలో విద్యార్థి, అధ్యాపకుడు, ఆయా రంగాలలె నిష్ణాతులైన వ్యాపారవేత్త ముగ్గురూ ఒకే వేదికపై ఉండి ఆయా విశయాలలో నైపుణ్యాలను అందించేందుకు స్టెమ్ స్టూడెంట్ టీచర్ ఎంట్రప్రెన్యూవర్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ కిసాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస ్థ అధినేత డా॥సాయిరాం రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు తమ ఐచ్ఛిక విషయాలను ఎంచుకుని ఇచ్చన ప్రెసెంటేషన్ ఆధారంగా వారి ఆలోచనలు వ్యాసార రంగంలో మరింత ముందుకు సాగడానికి తగు సూచనలను అందజేశారు.విద్యార్థి దశనుండే ఐచ్ఛిక అంశాలపై మక్కువ, లోతైన పరిశీలన చేయడంతో పాటు ఆ రంగంలో నిష్ణాతులుగా రూపొందడం, అందులోని వ్యాపార అవకాశాలను



అందిపుచ్చుకోవడం ద్వారా దేశానికి మానవ వనరులతోపాటు వందల మందికి ఉపాధి కల్పించే నాయకత్వం రూపొందుతుందని అన్నారు. వ్యవసాయం, ఫార్మా కెమికల్, కృత్రిమ మేధా, ఇంధన వనరులు వంటి అంశాలలో అద్భుతమైన అవకాశాలు దాగున్నాయని విద్యార్థులు దానిని అందిపుచ్చుకోని ప్రపంచ మేటి వ్యాపార వేత్తలుగా ఎదగాలని కాంక్షించారు.ఆయన విద్యార్థి నుండి వ్యాపారవేత్తగా ఎదిన క్రమాన్ని విద్యార్థులకు వివరించి వారికి నూతన ఉత్సాహాన్ని కలిగించారు.నేటి పోటీ ప్రపంచంలో మనల్ని మనం పరిచయం చేసుకోగలిగే బయోడేటా అవసరమని దానిని మనమే నలుగురికీ స్ఫూర్తిదాయకంగా రూపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ప్రేమ్ సాగర్ వివరించారు. కార్యక్రమంలో డా॥తిరుమల, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త

క్షయ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, సరైన మందులు సరన సమయంలో ఉపయోగిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని మండల వైద్యాధికారి డా॥జి.రామకృష్ణ అన్నారు.శనివారం క్షయనిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.క్షయవ్యాధిని సమాజం నుండి నిర్మూలించడానికి కృషి చేస్తామని సిబ్బంది మరియు సదస్యులతో ప్రతిజ్ఞ చేయించారు.క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి సరైన కాలం పాటు నిరంతరాయంగా మందులు వాడించడం ద్వారా వ్యాధిని సమాజం నుండి సాగనంపవచ్చని ఆయన అన్నారు.ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో క్షయవ్యాధి నిర్మూలనలో అంకిత భావంతో పని చేసిన వైద్య సిబ్బంది బండారు పద్మ (యం.ఎడవెల్లి), చెరుకుపల్లి సరిత (చౌడంపల్లి), కొండ వాణి(నార్కట్‌పల్లి) లకు పురస్కారాలను అందజేశారు.అందరూ ఈ విధంగానే కృషి చేసి క్షయరహిత సమాజ నిర్మానానికి కృషి చేయాలని



అన్నారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, క్షయవ్యాధి చికిత్స సనియర్ సూపర్ వైజర్ ఏ.అజయ్ కుమార్, పర్యవేక్షకులు బి.పద్మ, పల్లె దవాఖాన వైద్యులు డా॥లావణ్య, డా॥మమత, సిబ్బంది లిల్లిగ్రేస్, పి.శ్రీనయ్య, గీతాంజలి, ఏ.శ్రీనయ్య, స్వామి రాజ్, వీరమ్మ, బి.నాగమణి, ఆర్.స్వరూప, కే.శేఖర్, టి.శ్రీనివాస్ చారి, ఆశ కార్యకర్తలు, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిభిరం

మర్రిగూడ,23మార్చి,(ప్రభాతవార్త:

మండలంలోని కుదాబక్షుపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ డెవపలప్‌మెంట్ ఫొరం స్వస్థ క్యాన్సర్‌కేర్‌వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పాశం నారాయణరెడ్డి, మోహనమ్మల జ్ఞాపకార్థం పసునూరు ప్రదీప్‌రెడ్డి వైద్య శిభిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలకు నోటి, రొమ్ము, గర్భాలశయ క్యాన్సర్‌కు సంబందించి ఉచితంగాపరీక్షలు నిర్వహించారు. అదేవిదంగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు చతుర్వేది,వెంకటరావు, వైద్య బృందం,స్థానిక ఎఎన్ఎం సునీత,ఆశావర్కర్లు పద్మ,జయమ్మ,బొడ్డుపల్లి సైదులు,మహేందర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

మర్రిగూడ,23మార్చి,(ప్రభాతవార్త:



మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయడం జరిగింది.కాగా ఈ కార్యక్రమం ఈ నెల 15నుండి ప్రారంభం అయ్యింది.పశువులకు సోకే గాలికుంటు వ్యాధి టీకాలుతోనే నివారణ అవుతుందని పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెకటర్నరీ అసిస్టెంట్ ఎల్లేష్, గోపాలమిత్ర నరేష్,శివ పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి కళ్యాణం

చండూరు రూరల్,23మార్చి,(ప్రభాతవార్త:





చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామ లింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఉదయం పార్వతి పరమేశ్వర్ల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,లక్ష్మి దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి పరమేశ్వరుల కళ్యాణం తిలకించారు. స్వామి వారి కళ్యాణం వేదపండితులు,అర్చకుల మంత్రోచ్ఛ రణల మద్య శాస్త్రోక్తంగా అంగరంగవైభవంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నా మన్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఈవో జయరామయ్య, కమిటి చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు కారువంగ నరసింహాశర్మ, తిరుపతయ్య శర్మ, శంకర శర్మ,గిరి ప్రసాద్ శర్మ,పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ గురు సుఖ్‌దేవ్ వర్ధంతి

నాంపల్లి,23మార్చి,(ప్రభాతవార్త:



భగత్‌సింగ్ చేసిన త్యాగాలను నేటి యువత గుర్తు చేసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం భగత్‌సింగ్ గురు సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని నాంపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కన్న కలలను సాకారం చేయాలన్నారు.భగత్ సింగ్ అంటే యువతకు ఉత్తేజం అని, నేటి సమాజంలో జరుగుతున్న అసమానతలు,దోపిడిపై నిర్వహించే పోరాటాలలో యువత ముందుండాలన్నారు.నేటి కార్పోరేట్ పెట్టుబడి దారులు యువతను చెడు మార్గలవైపు మళ్లిస్తున్నారని ఆరోపించారు.దీంతో యువత పెడదారిపట్టి ఆగం అవున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో యువతను సక్రమమైన మార్గంలో తీసుకురావడానికి ప్రజా నాట్యమండలి ఆటై పాటై మేల్కొలుపుతూ అనేక పోరాటాలు చేస్తుందని, ఈ పోరాటాలలో యువత కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, అరుణ్, ముఖేష్, లక్ష్మణ్, ప్రణీత్, జాన్సవి,హర్షిత,పావని,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



అమ్మనబోలు నుండి నార్కట్‌పల్లికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పక్కా సమాచారం మేరకు మాటు వేసి పట్టుకున్నారు నార్కట్‌పల్లి పోలీసులు.ఎస్సై అంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో నిమ్మాని గ్రామంలో ట్రాక్టరుని పట్టుకుని పోలస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# ఘనంగా భగత్‌సింగ్ 96వ వర్ధంతి వేడుకలు

**నకిరేకల్, మార్చి 23, ప్రభాతవార్త:-**

ఈ రోజు నకిరేకల్‌లో నర్రా రాఘవరెడ్డి భవనంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఒక సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ విప్లవ పోరాటం స్వాతంత్ర పోరాటంలో కొత్త ఉరవడిని తీసుకొచ్చింది భగత్‌సింగ్ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో విప్లవకారునిగా త్యాగం ధైర్య సాహసాలకు మారుపేరుగా దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు మరియు భగత్‌సింగ్ బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యాన్ని వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతూ దేశముక్తి కోసం నవ్వుతూ ఉరికంబుమెక్కిన వీర యోధుడు దేశ ప్రజలు ఆనాడు ఐక్యంగా చేస్తున్న స్వాతంత్ర పోరాటంలో చీలికలు తేవడం కోసం ప్రజల్లో మత భావాన్ని రెచ్చగొట్టి హిందూ ముస్లిం విభజన విదాన్ని ఆ రోజు బ్రిటిష్ ప్రభుత్వ తీసుక వచ్చి రాజ్యాధికారాన్ని కాపాడుకోవాలని చూసింది నేడు ప్రజలలో మత భావాలను రెచ్చగొట్టి అన్నదమ్ముల వలె కలిసి బ్రతుకుతున్న ప్రజల మధ్యన వైశ్యామ్యాలు సృష్టించి ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకి దోచిపెట్టి తన రాజ్యాధి కారాన్ని కాపాడుకోవాలని బీజేపీ నరేంద్ర మోడీ చూస్తున్నారు. అందుకే ఈ దేశంలోని ఈ దేశ సంపదను లూటీ చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ప్రభుత్వాలని గద్దెదించే విధంగా రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటు వేసి గద్దె దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట గారు టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.




# హోళీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త:**



హోళీ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో హోళీ పండుగ సందర్భంగా కులవత్తుల వారితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆదివారం రోజు సాయంత్రం 7 గంట లకు కామ దహన కార్యక్రమం, సోమవారం హోళీ పండుగ నిర్వహించు కోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్‌లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట బొందయ్య, సిల్వర్ శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్టా చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బల రామ్‌రెడ్డి, గంటా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా ఎన్నిక

**నకిరేకల్, మార్చి 23, ప్రభాతవార్త:-**

నకిరేకల్ పట్టణంలోని అతి పురాతన లక్ష్మీ గణపతి దేవాలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులుగా బ్రహ్మదేవర రవి శంకర్, ఉపాధ్యక్షులుగా వలిశెట్టి మల్లేష్, కొండేటి శ్రీను, డికొండ ప్రకాష్, పల్ల శ్రీను గౌడ్‌లు, ప్రధాన కార్యదర్శిగా పందాల సైదులు, సహాయ కార్యదర్శిగా కారంగి నాగరాజు, మర్రా నాగయ్య,చౌగోని లింగయ్యలు, కోశాధికారిగా ఊర శ్రీనివాస్‌ను ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఆదరణ లేకుండా ఉన్న లక్ష్మీ గణపతికి గత వినాయక చవితి నుండి నిత్య పూజలు అభిషేకాలు జరగడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని, ఇంకా భక్తులు రావాలని కోరారు. పురాతన కాలం నాటి లక్ష్మీ గణపతి స్వామివారికి ఆలయాన్ని నిర్మించే బాధ్యత ప్రతి ఒక్క భక్తునిపై ఉందన్నారు.



లక్ష్మీ గణపతిని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ నాయకులు దర్శించు కున్నారని తెలిపారు. నూతన కమిటీకి అధ్యక్షునిగా తనను ఎన్ను కున్నందుకు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. స్వామివారు ఉనికిని ప్రచారంలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో పాటు కమిటీ సభ్యులు ఉయ్యాల శ్రీను, కర్నాటి ఉదయ్, మోర వేణుచారి, రాపోలు ప్రదీప్, సురేపల్లి అమరేందర్, వాలుగొండ వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అమిత్‌రెడ్డి ఆర్థిక చేయూత




**చిట్యాల రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మెండె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం సమాచారం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతుడి కుటుంబానికి పంపించిన రూ.10వేలు నగదు ఆర్థిక సాయాన్ని ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, ఉడుగు పాండు, దోటి బిక్షం, సోమనబోయిన మహేష్, దండంపెల్లి శివ, జాల రమేష్, రాచమల్ల మనోజ్, బెలిజ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా సుంకెట అన్వేష్‌రెడ్డి


**కేతేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:**

నూతనంగా నియమింపబడిన రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్రంలో రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అభివృద్ధి పరుస్తూ, అందుబాటులో ఉంచుతూ, విత్తర కొరత లేకుండా చూడాలని తెలియజేస్తూ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకెట అన్వేష్‌రెడ్డిని సన్మానించిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి మరియు నల్లగొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద గజమాల వేసి శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి, ఉపాధ్యక్షులు పెరక ఆంజనేయులు, కురుపాటి గణేష్, బోడ ప్రభాకర్, పెరమాళ్ళ నరేష్, కరెం మహేష్, పల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి గ్రామంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి

**కేతేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతిని జరిపారు. ఈ సందర్భంగా సిపియం పార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఉరి తాళ్ళను ముద్దాడినటువంటి భగత్ సింగ్ రాజు సుఖ్‌దేవ్ నేటి యువతరానికి ఆదర్శవంతులన్నారు. దేశ స్వతంత్ర కోసం పోరాడిన భగత్ సింగ్ పుట్టిన పంజాబ్ రాష్ట్రం నుంచి నేడు రైతాంగా నికి సరైన ధర చెల్లించాలని ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి వ్యవ సాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈనాడు పంజాబ్ రైతులు చేస్తున్నటు వంటి పోరాటానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో కుకుట్ల శోభన్ ఏడాకుల కోటయ్య, ఈవిటి, మెరుగు మల్ల దాసు, విజయ రెడ్డి బొప్పన నాగేందర్, ఇరుగు టాకూర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు ఈ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సబ్ స్టేషన్ పరిధిలోని నార్కట్‌పల్లి, మాండ్ర, ఎం.యడవెల్లి గ్రామాలకు విద్యుత సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ సహాయక ఇంజనీరు కె.చంద్రశేఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత


**నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడి చేసి 13 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.ఎక్కడా కూడా బెల్టు షాపులను నిర్వహించకూడదని ఆయన హెచ్చరించారు.



# పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త:**


వేసవి ఎండలకు పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనం కలగడానికి ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యం లో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోని విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, నర్ర బిక్షంరెడ్డి, ఎల్లాచారి, నాగరాజు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# తరుచూ మారుతున్న ప్రత్యేకాధికారులు

**తలలు పట్టుకుంటున్న క్షేత్రస్థాయి అధికారులు** | **గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి పనులు**

**భువనగిరి, ప్రభాతవార్త :** తరుచూ ప్రత్యేకాధికారులు మారుస్తుండడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామాలలో సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 02తో ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం చుట్టారు. తరుచూ అధికారులను మారుస్తుండడంతో క్షేత్రస్థాయిలో స్థానిక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు మారడంతో గెజిటెడ్ అధికారులకు పాలన వ్యవస్థ పగ్గాలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు స్థానిక మండలాల పరిధిలోని గెజిటెడ్ అధికారులకు రెండు, మూడు గ్రామాలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 15న జిల్లా పరిధిలోని 53 మంది ప్రత్యేక అధికారులు మారడంతో వారి స్థానంలో కొత్తగా బాధ్యతలు అప్పగించడంతో పాటు ఉన్న ప్రత్యేకాధికారులకే అదనంగా మరో రెండు, మూడు గ్రామాలను బాధ్యతలు అవ్వడంతో గ్రామాల్లో నెలకొనే మౌళిక సమస్యలను ఎలా పరిష్కరించగలుగుతామోనని తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలోని నాగారం మండలంలో పంచాయతీరాజ్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన అదికారి సొంత జిల్లాలో విధులు నిర్వహించకుండా యాదాద్రి జిల్లాలోని అడ్డగూడూరు, గుండాల, మోటకొండూర్ మండలాల్లో డిప్యూటేషన్‌పై అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 15న అదనంగా గుండాల పంచాయతీరాజ్ ఏఈ బాధ్యతలు సదరు డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారికి అప్పజెప్పడంతో వారి స్థానంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా విదులు నిర్వహించాలంటే స్థానిక మండల అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గత్యంతరం లేక స్థానిక మండలంలో అధికారులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారికి కేటాయించిన ప్రత్యేక అధికారి స్థానాల్లో ఉన్న అధికారులకే అదనపు బాధ్యతలు అప్పగించేలా ఉత్తర్వులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్‌కు నివేదికలు సమర్పించడంతో జిల్లాలో 53 మంది అధికారుల స్థానాల్లో ఉన్న అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫలితంగా తరుచూ అధికారులు మారుతుండడంతో గ్రామపంచాయతీ నిధులు డ్రా చేసే చెక్‌పవర్ డిజిటల్ కీని సైతం మార్చాల్సి వస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. ఇప్పటికైనా తరుచూ అధికారులను మార్చకుండా నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్‌లపై వచ్చే అధికారులకు చరమగీతం పాడి గ్రామాల్లో నెలకొనే మౌళిక సమస్యల పరిష్కారానికి ఏ మేరకు పారదర్శకమైన ఉత్తర్వులు జారీ చేస్తారో వేచి చూడాల్సిందే.



# మామూళ్ల మత్తులో రెవెన్యూ కార్యాలయం

- సమయపాలన పాటించని అధికారులు
- 12గంలు దాటినా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయి

**ఆత్మకూర్(ఎస్),23మార్చి, ప్రభాతవార్త: మండల రెవెన్యూ కార్యాలయంలో ఏ పని కావాలన్నా చేతివాటం తప్పడం లేదు.ఇటీవల మరీ మామూళ్ల ప్రభావం తీవ్ర స్థాయికి చేరింది.ఎంతటివారినైనా వసూలు చేయకుండా వదిలే ప్రసక్తే లేదనే విమర్శలు వస్తున్నాయి,కుల ఆదాయ,ఇతర సర్టిఫికెట్‌ల కోసం వచ్చినవారు, భూమి రిజిస్ట్రేషన్‌లు ఇతర పనులకు వచ్చిన వారికి మామూలు ఇవ్వందే పని జరిగే ప్రసక్తే లేదు.ఏ చిన్న పనికైనా ఒక రేటు నిర్ణయించి వసూలు చేయందే పని జరగడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి.కార్యాలయంలో పని చేస్తున్న ఒక ఉద్యోగి వసూళ్లకు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.**

**సిసి కెమెరాలు ఉన్నప్పటికీ కెమెరా బంద్ చేసి చేతివాటాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.**

వ్యవసాయ భూములు ధరణీలలో అన్‌లైన్ చేసుకున్నప్పటికీ అధికారులు ఏదో ఒక సాకు చెప్పి జాప్యం చేస్తున్నారు.ఇటీవల నూతనకల్‌కు చెందిన ఒక రైతు ఆత్మకూరు మండల శివారులో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వెళ్లగా అతని వద్ద 5వేల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెలువడగా,మరో వ్యక్తి కర్ణాటకలో ఆధార్ కార్డు నమోదు కాగా,5 వేల రూపాయలు తీసుకుని కుల ధ్రువీకరణ ప్రతం అందజేసినట్లు తెలుస్తోంది.ఇవి నామమాత్రమే కాగా ప్రతి రోజూ కార్యాలయంలో వేలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇక కింది స్థాయి సిబ్బంది ఉదయం 11 గంటనుండి కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులకు వంటలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ కార్యాలయం వంట గదిగా మారింది.ఇటీవల గౌస్ తండాలో కొత్తగా రెండు రూములు ఇల్లు నిర్మించుకుటున్న గిరిజనల వద్ద అనుమతి లేదంటూ నిర్మాణం వద్ద ఉన్న పారలు, గడ్డపారలు తీసుకువెళ్లి ఇంటికి 2వేల రూపాయల చొప్పున వసూలు చేశాక తహసీల్దార్ పని ముట్లు ఇచ్చినట్లు గిరిజనులు ఆరోపించారు.

**పోలీసులు సహకరించడంలేదు:**

మండలంలో జోరుగా ఇసుక దందా కొనసాగుతున్నప్పటికీ పోలీసులపై నెట్టివేస్తూ రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. పోలీసుల సహకారం లేనిదే ఇసుక అక్రమ రవాణా అరికట్టే శక్తి మా దగ్గర లేదంటూ రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. దాంతో మండలంలోని ఏపూర్, ముక్కుడు దేవులపల్లి ,రామన్నగూడెం, మక్త కొత్త గూడెం గ్రామాలలోని ఇసుక తరలింపు కొనసాగుతోంది. ఏపూర్ ఏట్లో రాత్రి వేళ 20ట్రాక్టర్‌లకు పైగా ఇసుకను తరలిస్తున్నాయి. ఈ ఇసుక దందా అధికారుల కనుసన్నలతోనే కొనసాగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

**సమయపాలన పట్ల నిర్లక్ష్యం:**

రెవెన్యూ అధికారులు ఉదయం 10గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉండగా, 12 గంటలు అయినా విధులకు హాజరు కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.వేసవికాలం కావడంతో రెవెన్యూ కార్యాలయంలో పనులు కోసం వచ్చే ప్రజలు ఉదయం 10 గంటలనుండి అధికారులకోసం వేచి చూసి రాకపోవడంతో వెనుతిరుగుతున్నారు.

- ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
- జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

రాజాపేట ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య వీధి దీపాల విషయంలో జాగ్రత్తలు వహించాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాజాపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శనివారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల పదవీకాలం మిగడంతో ప్రత్యేక అధికారులతో, ఎంపీటీసీలతో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.నాగవేణి, జెడ్పిటీసీ సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, సూపరిండెంట్ హరిత దేవిలు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ.. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటి సమస్య పారిశుధ్యం వీధిదీపాలు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, బేగంపేట ఎంపీటీసీ లేగల శ్రీలత, రేణుకుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ.. మండలంలోని అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేయని కూలీలకు హాజరు వేస్తూ కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పని చేస్తున్న కూలీలకు సరైన కూలీ డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు పక్క పెరిగిన చెట్లను తొలగించాలని, రాజాపేట బురుజుగోడ పరిధిలో చెట్లను తొలగించాలని తెలిపారు. ఏడు సంవత్సరాల క్రితం పాము కుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన పిల్లర్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలని వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని ఎంపీటీసీ దాచేపల్లి రాజు కోరగా 24 గంటల్లో పోలీసుల సహకారంతో తప్పకుండా తొలగిస్తానని ఎంపీఓ దినకర్ హామీ ఇచ్చారు. విద్యుత్ కోతలు లేవని, సరఫరాలో అంతరాయం ఉన్న సమయంలో వినియోగదారుని కోరిక మేరకు కొద్ది సమయం విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారిని మాధవి మాట్లాడుతూ.. మండలంలో 413 ఎకరాల వరి పంట నీటి సరఫరా లేక ఎండిపోయాయని తెలిపారు. బేగంపేటలో బీబీకే పనితీరు అసంతృప్తిగా ఉందని ఎంపీటీసీ ఆరోపించారు. జూన్ 4వ తేదీ వరకు ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఇదే చివరి జనరల్ బాడీ సమావేశంగా భావించి పలువురు ఎంపీటీసీలు మాట్లాడారు. అధికారులు గత బీఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి విషయంలో సహకరించలేదని రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ అన్నారు. కొందరు శాఖల అధికారులు రాకపోవడం మరికొందరు నివేదికలు సమర్పించకపోవడం పట్ల ఎంపీడీవో నాగవేణి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దాచేపల్లి రాజు, బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, లేగల శ్రీలత, ఎర్రోళ్ల స్వరూప, కారుపల్లి సుమలత, ఎడ్ల నరేష్ రెడ్డి, ఏవో మాధవి, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్‌రావు, అంగన్వాడీ సూపర్వైజర్లు అండాలు రమణకుమారి, విద్యుత్ ఏఈ చంద్రశేఖర్, పశు సంవర్ధక శాఖ ఏఈ చంద్రారెడ్డి, ఈజీఎస్ కరుణాకర్, ఏపీఎం నరసింహ, ఎంపీఓ దినకర్, ఆర్ఐ సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠతకు తెర దించేది ఎప్పుడు ...?

**భువనగిరి, ప్రభాతవార్త :** ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి వారం రోజులు గడిచిపోతున్న భువనగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోతుండడంతో కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. వాస్తవంగా తొలి జాబితాలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించడంతో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటి వరకు నాంచుడి దోరణితో అవలంభిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఎట్టకేలకు క్యామ మల్లేష్‌ను అభ్యర్థిగా ప్రకటించి ఉత్కంఠతకు తెర దించారు. కాగా .. కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ ప్రధాన కార్యదర్శి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో టిక్కెట్ దక్కించుకునేందుకు విశ్వప్రయ్నతాలు చేస్తున్నారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలో కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రభావితం అధికంగా ఉండడంతో వారు సూచించే వ్యక్తికే టిక్కెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తునాయి. ఇదిలా ఉండగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భువనగిరి ఎంపీ స్థానాన్ని బీసీ సామాజిక వర్గానికే కేటాయించాలని, గతంలోనే తీర్మానం చేశామని, దానికి కట్టుబడి ఉన్నామని విలేకర్ల సమావేశంలో కుండబద్దలు చెప్పారు. మరోవైపు అధిష్టానం ఆదేశిస్తే తమ కుటుంబం నుంచి పోటీ చేసే ఆలోచనలో పరిశీలిస్తామన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని, అటువంటి వారికి తగిన సమయంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం భువనగిరి ఎంపీ పార్లమెంట్ స్థానానికి ఎవరిని కేటాయించినా భుజాల మీద వేసుకుని తిరుగులేని మెజార్టీతో గెలిపించేందుకు కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ఉత్కంఠతకు తెర దించి పార్టీ అభ్యర్థిని ప్రకటించి క్యాడర్‌లో నెలకొన్న అయోమయ పరిస్థితులకు ఏ మేరకు తెర దించుతారో వేచి చూడాల్సిందే.

## తాగునీటి శుద్ధి కేంద్రంను పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త సూర్యాపేట:** శనివారం హిమంపేటలోని త్రాగు నీటి శుద్ధి కేంద్రంను జిల్లా కలెక్టటర్ ఎస్. వెంకట్రావు పరిశీలించారు. త్రాగునీటి సరఫరా జరుగుతున్నా తీరును ఏఈ జనార్ధన్ అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని చందుపట్ల, చిల్పకుంట్ల, ఇమాంపేట ద్వారా సరఫరా అవుతున్న త్రాగు నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నందు గ్రిడ్ డిఈ రాజేందర్ అందుబాటులో లేకపోవడం వలన కలెక్టర్ ఆగ్రహం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏఈ జనార్ధన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్ : జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు. శనివారం సూర్యాపేట జిల్లాలోని పెన్పహాడ్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్ నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జరగబోవు మూడు పరీక్షలు స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ డిఎస్ వెంకటయ్య, డివో డి.వెంకన్న, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులలల23 డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, లేనిపక్షంలో ఆసుపత్రులపై కటిన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ కోటాచలం హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆసుపత్రికి రెండు రోజుల గడువు ఇచ్చారు. ఆసుపత్రిలోని అనుమతిలేని లాబ్, ఫిజియోథెరపీ, ఎక్స్ రే ల్యాబ్‌లను సీజ్ చేశారు. ఆసుపత్రిలోని అర్హత లేని సిబ్బందిని ఏర్పాటు చేశారని, తక్షణమే అందరిని తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రతి ల్యాబ్‌కు సంబంధించి క్వాలిఫైడ్ టెక్నీషియన్లు ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాలలో ఫార్మసిస్టును ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సిజీరియన్ శాతం ఎక్కువగా ఉన్న జిల్లాలోని 11 ప్రైవేట్ ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వసంతి ఆర్థోపెడిక్ కేర్ హాస్పటల్ డిసెంబర్ 30, 2022 హాస్పటల్‌కు పర్మిషన్ అయిపోయిందని, హాస్పిటల్ పర్మిషన్ తీసుకోవాలని రెండు సార్లు నోటీసులు జారీ చేసిన పట్టించుకోలేదని తెలిపారు. రెండు మూడు రోజుల్లో పర్మిషన్ తీసుకోకపోతే హాస్పిటల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోదాడలో పలు ప్రైవేట్ వైద్యశాలలను, ల్యాబ్, స్కానింగ్ సెంటర్‌లను ఆయన ఆకస్మింగా తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్‌లలో లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్‌లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్కానింగ్ సెంటర్‌లో గర్భిణీల పరీక్ష నివేదికలను పరిశీలించారు. నర్సింగ్ హోమ్‌లలో కాన్పులు అయిన మహిళల వివరాలను పరిశీలించామన్నారు. జిల్లా వైద్య శాఖ కార్యాలయానికి కాన్పుల వివరాలు పరీక్షల వివరాలను వసూలు చేస్తున్న బిల్లులను పరిశీలించామన్నారు. ఫిజియోథెరపి కేంద్రం పక్కన ల్యాబ్‌ను సీజ్ చేశామని ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే తిరిగి అనుమతులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరక ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్, ఎస్ఓ వీరయ్య, వెంకటరమణ, డెమో అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**అనుమతిలేని ల్యాబ్, ఫిజియోథెరపి, ఎక్సరే మూసివేత**

**సిజీరియన్ శాతం ఎక్కువగా ఉన్న ఆసుపత్రులకు నోటీసులు**

# రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

**ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి**

**రైతులకు పసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి**



**మోటకొండూర్ ప్రభాతవార్త:** మోటకొండూర్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఐదు గ్యారంటీలలో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా రైతులను ఫసల్ భీమా యోజన అందజేయకపోవడం వల్ల రైతులు భారీగా నష్టపోయారని, ఇప్పుడున్న ప్రభుత్వం కరెంటు సమగ్రంగా ఇవ్వకపోవడం వల్ల పంటలు ఎండుతున్నాయని, ఎకరానికి ఒక్కో రైతుకు ఎకరానికి రూ.40వేలు నష్టపరిహారం అందజేయాలని, అదేవిధంగా నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ప్రతి మండలల వారీగా ఎన్ని ఎకరాలు నష్టపోయారో వ్యవసాయ అధికారులచే అంచనా వేసి తక్షణమే రైతులకు సహాయం చేయాలని భాజాపా జిల్లా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. తక్షణమే సమయం చేయాలని, లేనియెడల భాజపా తరపున పెద్ద ఎత్తున రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి యేనం శివకుమార్, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, శ్యాసుందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు పిసరి తిరుమలరెడ్డి, ఆనంతుల పాండు రంగారెడ్డి, మండల మాజీ అధ్యక్షులు జోరుకే ఎల్లేష్, గాజుల బాలరాజ్ గౌడ్, గంగారపు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తొడిగల సురేందర్ రెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, దండు ఉపేందర్, మల్లా అశోక్, బాల నరసింహులు, దాసరి నాగరాజు, బండి కిషన్, మల్లం కృష్ణ, శనిగారం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.






# తాగునీటి సమస్యపై వెంటనే స్పందించండి

త్రిపురారం,23మార్చి,ప్రభాతవార్త:

ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని జెడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వైస్ ఎంపిపి అవిరేండ్ల మట్టయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిషన్‌భగీరథ,గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు సమన్వయంతో వ్యవహరించి పైపులైన్‌ల లీకేజిని అరికట్టడంతోపాటు అవసంర ఉన్న చోట గేట్ వాల్స్,నల్లాలను ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని అరికట్టి అందరికీ తాగునీరు అందేలా గ్రామపంచాతీ సిబ్బంది సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యుత్ ఏఈ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యాసంగిలో వ్యవసాయ అవసరాల కొరకు విద్యుత్ వినియోగం తగ్గిందని,ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచి తాగు నీటి అవసరాల కోసం నిరంతర విద్యుత్‌ను అందిస్తామన్నారు. సమయపాలన పాటించకపోవడంతో పలువురు అధికారులు సమావేశం ముగిసిన అనంతరం హాజరయ్యారు.ఈ సమావేశంలో వాసం శెట్టి సత్యప్రభ తహసీల్దార్ గాజుల ప్రమీల, ఏఈలు బోడ మోహన్‌గాంధీ,గార్లపాటి వెంకట్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్,పశువైద్యాధికారిణి సంకరమద్ది శశికళ,ఇంచార్జ్ ఎంపిఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏపిఎం అశోక్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫరీదాబేగం, విజయలక్ష్మి,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం విక్రయాలపై రైతులు అందోళన చెందవద్దు

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త

ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులు ధాన్యం విక్రయాలపై ఎలాంటి అందోళన చెందవద్దని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అన్నారు. శనివారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు అన్ని మిల్లులు సిద్ధంగా ఉన్నాయని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ అసోసియేషన్ పనిచేస్తుందని, దాంట్లో ఎలాంటి మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థకు అస్కారం లేదన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు అవసరం ఉంటే వెంటనే చెల్లిస్తున్నామన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), జిల్లా కలెక్టర్ పౌరసరఫరాలశాఖ అధికారుల అదేశాలతో రైతు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా సజావుగా కొనుగోళ్లు జరుపుతామన్నారు. ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా ప్రభుత్వానికి, రైతులకు వారధిగా పనిచేస్తున్నామని, మిర్యాలగూడ పట్టణం పెద్ద రైస్ ఇండ్రస్టీస్ అని వేల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని తమ దృష్టికి తీసుకరావాలన్నారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకొని ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి లాభాలపేక్ష లేకుండా మద్దతు ధరకు అదనంగా ధాన్యం కొనుగోళ్ల చేస్తున్నామన్నారు. రైతులు పరిస్థితి అర్థం చేసుకొని మిల్లర్లకు సహకరించాలన్నారు.



# గంగదేవర జాతర ఏర్పాట్లు పూర్తి

గోగువారగూడెం(మిర్యాలగూడ), మార్చి 23 ప్రభాతవార్త

యాదవ అరాధ్యదైవమై గంగదేవర(గంగమ్మ) జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసినట్లు అలయ కమిటి సభ్యులు గౌని గంగయ్య, బొడ్డు సోమలింగం, జంగ స్వాములోరుయాదవ్‌లు తెలిపారు. స్థానికం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో గురగుట్టు గంగదేవర జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా గ్రామస్తులు పాడి పంటలు, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని మొక్కుంటూ కోరిన కోరెక్కలు తీర్చే తమ అరాధ్య దైవమైన జాతరను ఈనెల 24న అదివారం బోనాల గంపలతో గజ్జెల లాగులు ధరించి బేరిమోతాలతో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ జాతరకు గ్రామంతో పాటు ఐలాపురం, అభంగాపురం, పెద్దదేవులపల్లి,బాబుసాయిపేట, అన్నప్పరెడ్డిగూడెం, వేములపల్లి తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున వారి సౌకర్యార్థం తాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు తెలిపారు. వారి వెంట మట్టపల్లి లింగయ్యయాదవ్, పగిడి సోమయ్యయాదవ్, మేకల గోపయ్యయాదవ్‌లున్నారు.





## పోషక పదార్థాలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు అందించే పోషకపదార్థాలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిల్పిరెడ్డి పద్మ అన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశాల మేరకు శనివారం పట్టణంలోని సీతారాంపురం క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీలు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణీలు, కొర్రలు, సజ్జలు, రాగులు, సామలు, అరికెలు, అకుకూరలు, మునగాకు, పాలకూర, తోటకూర తదితర అకుకూరలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహిన్, మహారాజ్‌ఫబానా, విజయ, చంద్రకళ, నాగమణి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచాలి

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త




ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యతను ప్రజలకు తెలిపి ఓటు నమోదు శాతాన్ని పెంచాలని మెప్మా పిడి కరుణాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో క్రమబద్ధమైన ఓటర్ విద్య(స్విప్) ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఓటరు ఎన్నికలపై అవగాహన కలిగి ఓటు నమోదు, ఫిర్యాదులు(సీవిజిల్) సాంకేతికతపై అవగాహన కలిగియుండాలన్నారు. బిఎల్వోలు, అర్పీలు, సమభావన సంఘ సమాఖ్యలు, అంగన్‌వాడీ టీచర్లు విస్తృత ప్రచారం చేసి ఓటింగ్ శాతాన్ని పెరిగే విధంగా చూడాలన్నారు. ఓటు నమోదులో అనాసక్తి గల కారణాలను ఓటర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిసిసి శివాజినాయక్, టిఎంసి బక్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

**-25వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి**

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 25వార్డులో శ్రీకృష్ణమానసకాలనీలో శ్రీకృష్ణపట్నంహోటల్ సమీపంలో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీలో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకపోవడంతో భరించలేని దుర్వాసనతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకరాగా తక్షణమే అయన స్పందించి పరిసరాలను పరిశీలించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అయన వెంట మండాది శంకర్, శ్రీనివాస్, జాన్‌రెడ్డి, బిఎల్‌అర్‌బ్రదర్స్ తదితరులున్నారు.

# ఘనంగా భగత్‌సింగ్,రాజ్‌గురు సుఖ్‌దేవ్ వర్థంతి

మిర్యాలగూడ,మార్చి 23 ప్రభాతవార్త




ఏఐకెఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్,ఏఐఎఫ్‌డివై నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖ్‌దేవ్‌ల 93వ వర్థంతిని శనివారం మిర్యాలగూడలో ఎఐఎఫ్‌డివై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, నాయకులు పోతుగంటి కాశీ, భరత్‌లు మాట్లాడుతూ అనాటి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులను, కార్మిక ఉద్యమాలను అణిచివేసేందుకు ప్రజాభద్రత బిల్లును, పారిశ్రామిక సంబందాల బిల్లులను తీసుకొచ్చిందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖ్‌దేవ్ ముగ్గురు భారత విప్లవానికి నిలువుటద్దమన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, సుజేందర్, హరీష్, వంశీ, సందీప్, నాని, అజయ్, రాఘవ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త

గడ్డిపల్లి 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి మేడారం ఫీడర్ కిందగల చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా ఈనెల 24న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గం.లనుండి 10గం. వరకు ఫీడర్ పరిధిలోని మేడారం, బక్కయ్యగూడెం, గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందుకు రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

## ఎంపిపి ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి

మోతె,23మార్చి,ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో మండలంలోని వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించి, అనంతరం మాట్లాడుతూ వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, అవసరమైన గ్రామాలలో అద్దె బోర్లను తీసుకొని తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి గ్రామాలో సమస్య లేకుండా చూడాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామాలలో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, వ్యవసాయ బావులవద్ద విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో పాడి పశువులకు తగిలి ప్రమాదం జరుగుతుందని, కావున విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ పాలేరు



జలాశయంలో నీటిమట్టం తగ్గడంతో తాగునీరు ఇంకో పది రోజుల వరకు సరఫరా అవుతాయని, తరువాత ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్, తహసీల్దార్ సంఘమిత్ర సూపరిండెంట్ వెంకటాచారి, వైస్ ఎంపిపి సునీత మల్లారెడ్డి, జెడ్పీటిసి పందిళ్లపల్లి పల్లారావు, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# నేడు తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం

మోతె,23మార్చి,ప్రభాతవార్త:
మండల కేంద్రంలో నిర్వహించే శ్రీ తిరుపతమ్మ, గోపయ్య స్వామివార్ల కళ్యాణ జాత మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ పగడాల వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం స్వామివార్ల కళ్యాణ, సోమవారం అమ్మవారికి బోనాలతోపాటు జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. కళ్యాణం రోజున 2002-003 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు భక్తులకు అన్నదాన కార్యక్రమం, మోతే యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు అధిక



సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కమిటి సభ్యులు కోరారు.

# వీర యోధుల ఆశయాల కోసం పోరాడాలి

## న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్

ఆత్మకూర్(ఎస్),23మార్చి,ప్రభాతవార్త:
భగత్ సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాల కోసం పోరాడాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూర్ మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు విప్లవానికి పునాది వేశారని, దేశ ప్రజల కోసం వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానలపై పోరాటాలు చేయాలని, భగత్ సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగం వృధా కాదని , ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అలుగుబెల్లి వెంకన్న,



పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు పిడమర్తి భరత్, పివైఎల్ మండల నాయకులు పోతురాజు ప్రతాప్, నాయిని వినయ్, బాదే రాములు, కలంచర్ల లింగయ్య, పిడమర్తి ఎల్లయ్య, బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



చిన్నారులకు సమతుల ఆహారం అందించడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులై ఉంటారని ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగామోత్కూర్ సెక్టార్ సూపర్ వైజర్లు పరిమి రజిని, జె.నాగమణిలు అన్నారు. మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోషణ అభియాన్‌పై అవగాహన కల్పించుకొని రోజువారి ఆహారంలో అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పిండిపదార్థాలు,



మాంసకృతులు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకున్నపుడే పోషణ స్థితి మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల నడుమ నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3-6 సంవత్సరల పిల్లలను పంపించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సమతుల ఆహారం అందించడంతో పాటు ఆటపాటలతో చక్కని విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ రమణి, అంగన్వాడీ టీచర్లు దేవకమ్మ, మరియమ్మ, నాగమణి, సునంద, సుశీల, శోభ, పద్మ, సంధ్య, ఆశ వర్కర్ యాదమ్మ తో పాటు బాలింత, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఆపదలో ఆపన్నహస్తం

నూతనకల్(మద్దిరాల),23మార్చి,ప్రభాతవార్త:
మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన రాగి వెంకటమ్మ కంటి చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎన్ఓసి పత్రాన్ని హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంలో తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు.

# గొలుసు దుకాణాలపై దాడులు

నూతనకల్(మద్దిరాల),23మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో శనివారం ఎస్ఐ మద్ునా యుడు ఆధ్వర్యంలో గొలుసు ద ుకాణాలపై దాడులు నిర్వహిం చా రు. ఈ సందర్భంగా ఎస్ఐ మా టా ్లడుతూ గ్రామానికి చెందిన పేరబోయిన వెంకటమ్మనుండి 5 లీటర్ల సారాయి ఆమంచి మహేష్ వద్ద రెండు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌లు పాల్గొన్నారు.

# రాతి దర్వాజ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేత

నూతనకల్,23మార్చి,ప్రభాతవార్త:



సీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్తరద్వార రాతి దర్వాజా నిర్మాణానికి గ్రామానికి చెందిన కొండ లింగయ్యయ 50వేల రూపాయలను విరాళంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కర్యాక్రమంలో మాజి సర్పంచ్, పార్టీ నాయకులు మించు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, ఇరుగు కిరణ్, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## ..డిపిఓ సురేష్

పెన్‌పహాడ్,23మార్చి,ప్రభాతవార్త:
మండలంలోని గ్రామాలలో వేసవిలో ప్రజలకు ఎదురవుతునన మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని జిల్లా పం చాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. శనివారం మం డల కేంద్రంలో మంచినీటి సరఫరాకు ఎద ురవుతున్న సమస ్యలను నేరుగా పరిశీలించి పైప్ లైన్‌ల



వద్ద లీకేజీలను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత రిపేర్ చేయించి అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీ లించారు. పారిశుధ్య సమస్య లేకుండా చూడాలన్నారు. అదేవిదంగా ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటర్ ఆపరేటర్ల పని తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శివ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది ,ఎంపిడివో కార్యాలయ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం చెల్లించాలి

## -బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

రైతులు ఆరు గాళ్ళం కష్టపడి పండించిన పంటచేలు ఎండిపోతుండడంతో మనోవేదకను గురై కంటతడి పెట్టుకుంటున్నారని, ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. శనివారం భువనగిరి మండలంలోని హన్మపురం గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం మన రాష్ట్రంలో అమలు జరిగి ఉంటే ఇలా నష్టపోయినప్పుడు రైతులకు ఆసరాగా నిలిచేదని అన్నారు. గత ప్రభుత్వం ఫసల్ బీమా పథకానికి తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి తేస్తే నరేంద్ర మోడీకి మంచి పేరు వస్తుందని, కావాలనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమే అని, ఇలాంటి ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించిందని మండిపడ్డారు. ఇప్పటికైనా నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా పసల్ బీమా పథకాన్ని అమలు చేస్తే రైతులు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అదుకోని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఆందోళన, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేశ్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేనం శివకుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకిర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెనాపెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, బీజేపీ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయి

వలిగొండ ప్రభాతవార్త:

క్రీడల పట్ల యువత ఆకర్షితలైతే చెడు వ్యసనాలు దూరం అవుతాయని తహసిల్దార్ పీ.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని ఆరూర్ గ్రామంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని, ప్రారంభించి మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి చూపి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, నిరుద్యోగ సమస్యను అధిగమించాలని సూచించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజుగురు, సబ్‌దేవుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, నీల దేవేందర్, సీఈపై మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య, బండారు నర్సింహారెడ్డి, బుర్ర నర్సింహ, బుర్ర మల్లేశం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధికి అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

వలిగొండ ప్రభాతవార్త:

జిల్లాలో మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధికి అధికారులు పక్కడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పి.జెన్‌షాలోం శనివారం తన ఛాంబర్‌లో మార్కెట్ కమిటీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మార్కెటింగ్ వ్యవస్థను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి విధుల పట్ల శ్రద్ధ వహించాలని, లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారిని సబిత, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీల సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లు పంపిణీ

ప్రభాతవార్త బొమ్మలరామారం:



రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట వారు బొమ్మలరామారం మండలం, పెద్ద పర్వతాపూర్‌లో గల సాయి ధామంలో ఉన్న పేద మహిళలకు శనివారం డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, న్యూక్లబ్స్ ఎక్స్టెన్షన్ జోన్-2 సహకారంతో రామానంద ప్రభుజి చేతుల మీదుగా ఉచితంగా రూ.16వేలు విలువగల రెండు కుట్టు మిషన్‌ల పంపిణీ చేసారు. ఈ సంర్భంగా శ్రీ రామానంద ప్రభుజి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయమైనదని, రోటరీ చేస్తున్న సేవలను ప్రశంసించడం జరిగింది. దీకొండ వెంకటేష్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, కార్యదర్శి కైరం కొండ సుధీర్, బెలిదె అశోక్ కోశాధికారి, ఆశ్రమ నిర్వాహకులు చెంద్రారెడ్డి, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు రోటరీ క్లబ్ అధికారులు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రభాతవార్త బొమ్మలరామారం:



రజకులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మండల రజక సంఘం నాయకులు తునికి మహేష్ రజక ఆధ్వరనంయలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 12 శాతం జనాభా గల రజకులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు జూపల్లి శ్రీకాంత్, జూపల్లి చంద్రమౌళి, జూపల్లి మహేష్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వేములకొండ గ్రామ శివారులోని మూసీనది నుండి ఏలాంటి అనుమతులు లేకుండా రాత్రి వెలల్లో లారీలో ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానంతో లారీ ఆపి ఆరాతీయగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు లారీ టీఎస్ 08 యుఎఫ్ 0456ను పట్టుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ మహేందర్ లాల్ లారీ, ఓనర్, డ్రైవర్ గడ్డపాటి సురేష్‌పై క్రైమ్ నెంబర్ 108/2023, యు/ఎస్ 379 ఐపీసీ సెక్షన్ 21(1) ఎంఎండీఆర్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శనివారం చెప్పారు.



## యాదాద్రి భువనగిరి వార్త

## అభివృద్ధి విషంలో అధికారులు అధికార పార్టీ సహకరించలేదు

రాజాపేట ప్రభాతవార్త:




ప్రజా ప్రతినిధిగా గెలిచి రేణిగుంట, నర్సాపురం గ్రామాలకు ప్రజలకు ఎంతో సేవ చేయాలని రాజకీయంలోకి వచ్చి గెలిచిన తనకు అధికారులు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని, దీంతో ఆశించినంత మేర పనిచేయలేకపోయానని రేణిగుంట ఎంపీటీసీ సభ్యురాలు బొద్దుల మౌనిక నగేష్ ఆవేదనతో తెలిపారు. శనివారం రాజాపేట సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మరో మూడు నెలలు గడిస్తే ఐదు సంవత్సరాల తన ఎంపీటీసీ పదవీకాలం పూర్తవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో విన్నవించిన సమస్యలు ఒకటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు.

## పాముకుంట గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడి, దోషులపై చర్యలు తీసుకోవాలి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ కట్టడాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అట్టి స్థలాన్ని కాపాడాలని కోరుతూ శనివారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో నాగవేణి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్ లకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కట్టడాన్ని కూల్చివేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేనున్నట్లు హెచ్చరించారు.

## కష్టపడి పెంచడం, పెరిగిన చెట్లను నరకడంతో ప్రభుత్వ నిధులు వృథా

రాజాపేట ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డుపక్క కష్టపడి పెంచిన చెట్లను నరికి వేయడం ప్రభుత్వానిధులు వృధా చేయడమేనని రాజాపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు అన్నారు. శనివారం రాజాపేట జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజాపేటతో సహా పలు గ్రామాలలోని రోడ్డుపక్కల పెంచిన చెట్లను నరికి వేయడం ఎంతవరకు సభవాని ప్రశ్నించారు. ఈ విషయంలో ఈజీఎస్ అధికారి కరుణాకర్, ఎంపీవో దినకర్‌తో మాట్లాడుతూ, మరోసారి చేయబోమని హామీ ఇచ్చారు.




# వైభవంగా తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

మేళ్లచెరువు మార్చి 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీతిరుపతమ్మ తల్లి, శ్రీగోపయ్య ఆలయంలో శనివారం కళ్యాణ మహోత్స వాల తిరునాళ్ల జాతర కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆ లయంలో శ్రీవిఘ్నేశ్వరస్వామివారికి తొలిపూజలు, పుణ్యాహవచనములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, సహస్రనామ అర్చనపారాయణములు, హారతులు, గుడిసేవలు అత యంత ఘనంగా జరిగాయి. ప్రభోత్స వం, వివిధ సాంస్కృతిక కార య్రక్రమాలకు, అన్నప్రసాద వితరణకు భారీస్థాయిలో ఏర్పాట్లను సిద్ధం చేశా రు. మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ తల్లి, శ్రీగోపయ్యస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్స వాల తిరునాళ్ల జాతర కార్య క్రమాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ బత్తుల సాంబయ్య, పదిలోజు గోవిందాచార్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర కమిటి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పి.హెచ్.డి డిగ్రీ సాధించిన నకిరెకంటి అశోక్



రామన్నపేట, మార్చి23 ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఎర్రోళ్ళ(నకిరెకంటి) అశోక్ పి.హెచ్.డి డిగ్రీని సాధించినట్లు ఉస్మానియా యూనివర్సిటీ వారు శనివారం ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం పొలిటికల్ పార్టిసిపేషన్ పర్సన్స్ విత్ డిజిబులిటీ ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (రాజకీయాల్లో దివ్యాంగుల భాగస్వామ్యం తెలంగాణలో అద్యయనం) అనే అంశంపై ఓ.యూ రాజనీతి శాస్త్రంవిశ్రాంత ప్రొఫెసర్ జాడి ముసలయ్య(హెచ్ఓడి) పర్యవేక్షణలో అశోక్ పి.హెచ్.డి పూర్తి చేశారు. కాగా రాజకీయ హక్కుల కోసం అనే అంశంతో తన పరిశోధన గ్ర ంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ పరిశోధన దేశ, రాష్ట్ర రాజకీయాల్లో దివ్యాంగులకు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో రాజకీయ ప్రాధాన్యత లేనందున వారికి చట్ట సభల్లో ఖచ్చితమైన అవ కాశాలు కల్పి ంచాలని తెలి యచేస్తూ పలు రాజకీయ పార్టీలు, నాయకులకు ఈ అంశం ఎంతో ఉపయోగపడ్తుందని తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఆర్డీవో కార్యాలయం ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం ధర్నా

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 ప్రభాతవార్త

సాగర్ ఎడమకాలువ కింద పంటలేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య అన్నారు. శనివారంరైతుల సమస్యలు తీర్చాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా వేలాదిమంది రైతులు బోర్లు, బావులు, చెరువుల కింద వరి, ఇతర పంటలు సేద్యం చేశారని, పొలాలు పొట్టదశలో ఉన్న సమయంలో ఒక వారంరోజులు నీటిని విడుదల చేయాలన్నారు. ఎంతోమంది రైతులు సేద్యం చేసిన పంట పొలాలు ఎండిపోయాయని, ఎండిపోయిన పంట పొలాల కు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతుల వివరాలను నమోదుచేసి ప్రభుత్వానికి పంపించడం




ద్వారా వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు, నాయకులు అంబటి వెంకటయ్య, అంజయ్య, సాంబయ్య, లఘపతి, నగేష్, వెంకటి, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను ముత్తయ్య, సైదా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి

పాలకవీడు మార్చి 23 ప్రభాతవార్త



ధృవతారలైన సర్ధార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సభను పాలకవీడు మండలకేంద్రంలో నిర్వహించిన సందర్భంగా హాజరైన ఏఐవైఎఫ్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకటేలు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ సమయంలో కార్మిక నాయకుడైనలాలా లజపతిరాయ్‌పై ఒక పోలీస్ అధికారి విచక్షణారహితంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని భయపెట్టేందుకు పార్లమెంట్‌పై పొగబాంబు వేసినందుకు, అంతకుముందే పంజాబ్‌రాష్ట్రంలో అనేక మంది చైతన్యవంతమైన యువకులను స్వాతంత్ర సమరయోధులుగా తీర్చిదిద్దినందుకు పగబట్టిన బ్రిటిష్ ప్రభుత్వం సింగ్‌ను ఉరితీయాలని నిర్ణయించింది. క్షమాభిక్ష కోరితే వదిలి వేస్తామన్న బ్రిటిష్‌వారి సూచనను త్రోసిపుచ్చి తృణప్రాయమైన ఈ ప్రాణాలకోసం బానిస ప్రభుత్వాన్ని క్షమాభిక్ష కోరనని ధైర్యంగా ముందుకు వెళ్లి ఉరితాడు ముద్దాడిన సర్ధార్ భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం కావాలని వారన్నారు. మిత్రులు చేసిన అసమాన త్యాగాలను నేటి యువతరం స్మరించుకోవాలని పోరాటాల పునాదుల మీదనే, త్యాగాల పునాదుల మీదనే సమసమాజం నిర్మితమవుతుందని వార న్నారు. ఈ కార్య క్రమంలో వేముల రామయ్య, చిన్న ఎల్లయ య్య, పొలకట్ల భాస్కర్, కనకయ్య, జి.సత్యనారాయణ, సైదులు, చారి పాల్గొన్నారు.

# గర్భిణీలు మెను ప్రకారం ఆహారం తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ లెవల్, పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడి టీచర్లు మాటా ్లడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సమతుల ఆహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. తకు ్కవ ఖర్చుతో పోషకాలతో కూడిన ఆహారం ఎలా తీసుకోవాలో వివరించారు. గర్భిణీలు, బాలింతలు నిర్ధేశించిన మెనూ ప్రకారం ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలు తక్కువ బరువుతో పుట్టకుండా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎస్కె.జరీనాబేగం, స్రవంతి, మీరాబి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



## జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల ముమ్మర తనిఖీలు

నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట, నల ్లగొండ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు ముమ్మరతనిఖీలు నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళిచారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ– కోదాడ రహదారిపై ఎన్నికల సందర్భంగా ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి ఈ రహదారి గుండా వచ్చీ పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. డబ్బు, మద్యం, బంగారం తదితరాలు నిబంధనల కు విరుద్ధంగా తరలించకుండా ప్రతినిత్యం వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నిక

-ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్యకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయన నివాసగృహంలో యువజన నాయకుడు అశోక్‌మిత్రబృందంతో కలిసి గజమాలతో సత్కరించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గుండ్ల రాజేష్, యల్లావుల శివ, పర్వతాలు, కోటి, వెంకటేష్, సుందీప్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర పోరాట యోధుల వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త



భారత స్వాతంత్ర పోరాట యోధులు సర్ధార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నేరేడుచర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిచిత్రపటాలకు పూలమాలువేసి ఘన నివాళులర్పించారు. అన ంత రం ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల యవ్వనదశలోనే ఉరికొయ్యను ముద్దాడిన త్యాగశీలురు అని ఆనాడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు చేసిన వీరోచిత పోరాటం వల్లనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలు అజరామరంఅని వారి త్యాగాలను బలిదానాలను స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఎందరో త్యాగధనులు చేసిన అసమాన పోరాటాల వల్లనే దేశానికి స్వాత ంత్ర్యం సిద్ధించినప్పటికీ నేడు ఆ స్వాతంత్ర్య ఫలాలు పేద ప్రజల దరిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మరాజు వెంకట్, బెల్లంకొండ గోవిందుగౌడ్, కుంటిగొర్ల శ్రీకాంత్, మొగరాల శ్రీను, ఎర్ర నాగశేఖర్, చిలకరాజు జానయ్య, మన్నెం జగ్గారావు, సైదులు,మరియు భిక్షంలు పాల్గొన్నారు.

# నమో డ్రోన్ దీదీ పథకంతో మహిళలకు చేయూత

*నాగారం, మార్చి 23, ప్రభాతవార్త:-*
గ్రామీణ మహిళలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ప్రధానమంత్రి మోడీ నమో డ్రోన్ దీదీ పథకానికి శ్రీకారం చుట్టారని పారదీప్ ఫాస్పేట్ లిమిటెడ్ జాయింట్ జనరల్ మేనేజర్ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. తొలి విడతలో ఈ పథకం కింద శిక్షణ పూర్తి చేసిన 12 మంది డ్వాక్రా మహిళలకు గురువారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరిలో డ్రోన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఫారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూ, మహిళ సాధికారత సాధించడంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యత దేశ వ్యాప్తంగా ఎరువుల కంపెనీలకు అప్పగించగ ఈ ప్రాంతంలో పారదీప్ ఫాస్పేట్ లిమిటెడ్ తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పారదీప్ ఫాస్పేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్స్ జి.ఎల్.లక్ష్మి కిషోర్, బి.వెంకట ప్రవీణ్, ఎస్.మెహబూబ్ బాషా పాల్గొన్నారు.






## రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత కేసు నమోదు

*నాగారం, మార్చి 23, ప్రభాతవార్త:-*



అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగారం మంలంలోని పేరబోయినగూడెం గ్రామ సమీపంలోని బిక్కేరువాగు నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా శుక్రవారం రాత్రి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్‌చేసి డ్రైవర్ ఓనర్‌పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సతీష్ లింగయ్య తదితరులు ఉన్నారు.

# అమ్మ పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశం

*తిరుమలగిరి, మార్చి 23, ప్రభాతవార్త:-*
తిరుమలగిరి మండలంలోని తొండగ్రామంలో ఎమ్‌పిపిఎస్ఎస్‌సి కాలని నందు ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ రెడ్డి అధ్యక్షతన అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి కమిటీ చైర్‌పర్సన్ మేకల మంజుల మరియు 13 మంది సభ్యులు హాజరు కావడం జరిగింది. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగైన విద్యాబోధన పాఠశాల నిర్వహణ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల నమోదు బాధ్యత తదితర అంశాలపై చర్చించడం జరిగింది. కమిటీ పర్యవేక్షణతో పాఠశాల అభివృద్ధి చెందుతుందని ఇందుకొరకు అందరూ సహకరించాలని, వేసవి సెలవుల కంటే ముందు విద్యార్థుల నమోదు గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మురళి, ఎమ్. అనితా కుమారి, ఎస్.కె. జానిబేగం మరియు తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**- సీడీపీవో పద్మావతి**

*తిరుమలగిరి సాగర్, మార్చి 23, ప్రభాతవార్త:*
గర్భిణీలు, చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని రైతు వేదికలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలికలు, బాలింతలు చిరుధాన్యాలు, ఆకు కూరలు తదితర పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. చిన్నారులు, యోగ, వ్యాయామం చేయడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఈవో జానకి రాములు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి, అనిత, కళావతి, ఝాన్సీరాణి, పుష్ప, రమణ, పాపమ్మ తదితరులు ఉన్నారు.



## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

*తిరుమలగిరి, మార్చి 23, ప్రభాతవార్త:-*
భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల ఉద్యమ స్ఫూర్తితో యువత



మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931 మార్చి 23న ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం భగత్‌సింగ్ రాజగురు సుఖదేవులను చట్ట విరుద్ధంగా ఉరితీసింది అన్నారు. ఉరి తీయబడతామని తెలిసి ఆ ముగ్గురు వీరులు ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఆకాశం ప్రతిధ్వనించేలా నినాదాలు చేశారని, తమ అమూల్యమైన ప్రాణాలను దేశమాత కోసం సమర్పించారని కొని ఆడినారు. నేటి మోడీ ప్రభుత్వం భగత్‌సింగ్ ఆశయాలను నెరవేరుస్తామని చెబుతూనే, ఆయన ఆశయాలను తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్ తదితర మత సంస్థలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వేర్పుల కర్ణాకర్, యేసబోయిన గంగయ్య, షర్షు నరసయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



*కొండమల్లేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:*
కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం టియుడబ్ల్యూజెఐజెయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్‌రావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేడు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజున వర్కింగ్ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాదె గిరిధర్‌రావు మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజెయూ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ మీడియా కమిషన్‌కు రాజ్యాంగ భద్రత కల్పించాలని జర్నలిస్టుల మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక జాతీయ శాసనాని రూపొందించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ పాషా, బొమ్ము వెంకటరమణయాదవ్, వెంకటేశ్వర్లు, బూడిద శ్రీనివాస్‌యాదవ్, చిలువేరు శ్రీధర్, ఖాజా మొహినోద్దిన్, పెద్దిశెట్టి మహేందర్ భూతరాజు ఆంజనేయులు, చేపూరి కార్తీక్, ఆడెపు సతీష్, పొదిల శేఖర్, కొర్ర నాగరాజునాయక్, తోటపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇసుక డంపును పరిశీలించిన అధికారులు

*తిరుమలగిరి, మార్చి 23, ప్రభాతవార్త:-*
తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ శివారులో సర్వేనెంబర్ 113,114 గల మామిడి తోటలో అక్రమంగా తాటిపాముల బిక్కెరి వాగు నుండి ఇసుకను ట్రాక్టర్ల తరలించి డంపు చేసిన సుమారు 100 ట్రిప్పుల ఇసుక డంపును రెవెన్యూ ఆర్ఐ ప్రసన్న శనివారం పరిశీలించారు. ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా తాటితపాముల బిక్కెరి వాగు నుండి డంపు చేసి రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం. ఆర్ఐ ప్రసన్న వెంట శ్రజీత్ రెడ్డి ఉన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*శాలిగౌరారం ప్రభాతవార్త:*
పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సీడీపీఓ అస్రా అంజుమ్ అన్నారు. శాలిగౌరారం, పెర్కకొండారం సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో సీడీపీఓ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు, కిశోర బాలికలకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయని అస్రా అంజుమ్ తెలిపారు. పెర్కకొండారం అంగన్వాడీ -1లో పిల్లలకు అక్షరాభ్యాసం, శాలిగౌరారంలో గర్భిణీలకు శ్రీమాంతం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు జ్యోతి, భవాని, ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు సంధ్య, విమల, కరుణ, మంగమ్మ, శ్రీలత, మల్లమ్మ, సావిత్రి, రేణుక, యల్లమ్మ, అమరావతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి

*గరిడేపల్లి మార్చి 23 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల మల్లారెడ్డి నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులు కాగా రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుందు రామాంజి గౌడ్, మాజీ సర్పంచ్ ముప్పా వ్రరపు వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర్లు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మార్చి 23 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భం శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీ న ర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

*అనంతగిరి ప్రభాతవార్త:*

శనివారం ఉదయం 3 గంటల సమయంలో అక్రమంగా, దొంగతనంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పాలేరు వాగు, గొండ్రియాల మదుగా కోదాడకు ఇసుకను తరలిస్తున్న టిప్పర్ నెంబర్ టీఎస్-37 టీజే-3438 గల టిప్పర్‌ని గొండ్రియాల గ్రామ శివారులో పట్టుబడి చేయడం జరిగింది. దాని డ్రైవరు ఇనుపనుర్తి రాజేష్ తండ్రి కోటయ్య, ఓనర్ ఉమ్మినేని గోపి కృష్ణపై కేసు నమోదు చేయడం జరిగిందని అనంతగిరి ఎస్ఐ తెలిపారు.

## పోలీసు కవాతు

*మునగాల ప్రభాతవార్త:*



రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం మునగాల మండలం లోని అత్యంత సమస్యాత్మక గ్రామాలైన నరసింహుల గూడెం కలకోవా జగన్నాథపురం, నారాయణ గూడెం గ్రామాలలో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో కలిసి మునగాల సిఐ డి.రామకృష్ణారెడ్డి, బి.అంజిరెడ్డి, ఎస్ఐ మునగాల(ఫ్లాగ్ మార్చ్) కవాతు నిర్వహించడం జరిగింది.

## నేడు కోదాడలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కోదాడ పట్టణంలో ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో రామూర్తి నగర్ ఫీడర్, హుజూర్ నగర్ రోడ్ ఫీడర్ 11 కేవీ లైన్‌లలో మరమ్మతులు, ట్రీ కటింగ్ కొరకు విద్యుత్ సప్లై నిలిపి వేయబడుతున్నది, కావున వినియోగదారులు సహకరించగలరని పట్టణ ఏఈ మల్లెల శ్రీనివాసరావు తెలిపారు.

## చికిత్స పూర్తి కాలం మొత్తం మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుంది

-త్రిపురవరం సూపర్వైజర్ విజయ్‌కుమార్

*అనంతగిరి ప్రభాతవార్త:*

త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చనుపల్లి గ్రామ పంచాయతీలో ఏసీఎఫ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ విజయ్ కుమార్ మాట్లా డుతూ.. రెండు వారాలు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి తెమడ పరీక్షను చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయినచో చికిత్స పూర్తికాలం మందులు వాడితే వ్యాధి పూర్తిగా న్యాయమవు తుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వ్యాధి చికిత్స తీసుకున్నన్ని నెలలు నెలకు రూ.500లను వారి పౌష్టికాహారం కొరకు వారి వ్యక్తిగత బ్యాంకు



ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్షయ వ్యాధికి సంబందించిన అన్ని రకాల పరీక్షలు, చికిత్సకు సంబంధించిన మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తాయని తెలియజేశారు. ఈ ఏసీఎఫ్ క్యాంపులో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ విజయకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సుభాషిని, ల్యాబ్ సూపర్వైజర్ భార్గవి, ఏఎన్ఎం పద్మావతి, ఆశాలు సుజాత, ఉమా పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

*చండూరు,23మార్చి,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని ఉడతలపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి దేవాలయంలో తాళాలు పగులగొట్టి దుండగులు శటగోపం, 3జతల మంగళసూత్రాలు అపహరించినట్లు తెలిపారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన కొరిమి ఓంకారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## గీత కార్మికుడు మృతి

*చండూరు,23మార్చి,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని పుల్లెంల గ్రామానికి చెందిన పాలకూరి మారయ్య(65) అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగాద రోజు మాదిరిగా గురువారం తాటి చెట్టు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. హైద్రాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మారయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 108లో గర్భిణీ ప్రసవం

*మునగాల ప్రభాతవార్త:*



108లో ప్రసవం చేసి తల్లి బిడ్డను సురక్షించారు. మండల పరిధిలోని వెంకటరమణ పురానికి చెందిన కొండమీది మౌనిక నొప్పులతో బాధ పడుతుండగా 108 సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని అంబులెన్స్‌లో తీసుకుపోతుండగా మధ్యలో ప్రసంగించడం జరిగింది. ఈ ప్రసవంలో వైద్యం అందించిన వారిలో ఈఎంటి ఇమామ్ పాషా, పైలెట్ శోభన్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*డిండి, మార్చి 23,ప్రభాతవార్త*

గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్య క్రమాన్ని చేపట్టినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు టీకాలను వేశారు. ఈసందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఉచితంగా బయోవెట్ రక్ష వీ వ్యాక్ టీకాలు వేస్తోందని,వీటిని రైతులు సద్వినియోగం చేసు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మండలంలోని గుండ్లపల్లి, గోనకల్, జేత్యాతండా, కాల్యాతండా, ప్రతాప్‌నగర్, తవక్లాపూర్, ముత్తోర్నిబావి, కొత్తతండాలలో గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టి 1849 పశువులకు టీకాలు వేశామని, ఇందులో తెల్ల పశువులు 1,025, గేదె జాతి పశువులు 824 ఉన్నాయన్నారు.

## నేటి నుంచి శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుండి 30 వరకు 7 రోజుల పాటు వైభవంగా జరగనున్నాయని దేవాలయ చైర్మన్ వైస్ చైర్మన్‌లో అమరనేని వెంకటేశ్వరరావు యాదవ్, వెంకటేశ్వరరావులు తెలిపారు. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రికలు, గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాలతో మామిడి తోరణాల అలంకరణ, స్వామివరాఞ ఉత్సవమూర్తులకు నవ కలశ పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాలతో ప్రారంభమై ఈనెల 30 శనివారం పవళింపు సేవ భజన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముదుంబ విష్ణువర్ధనాచర్య, గ్రామ పెద్దలు లిక్కి వెంకటయ్య, నందుల లక్ష్మీనరసింహాశాస్త్రి, యాదా హనుమంత రావు, గుండపునేని ప్రభాకరరావు, కాసాని పుల్లయ్య, బాలెబోయిన రామారావు, కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## గానుగబండలో బీఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

*తుంగతుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:*

మండలంలోని గానుగబండ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యాక్షులు జటంగి రమేష్ పార్టీకి రాజీనామా చేసి గానుగబండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోర జలంధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జటంగి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఆరోగ్య శ్రీ, 10లక్షల బీమా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఐకమత్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పనిచేసి కా ంగ్రెస్ పార్టీ మెజార్టీతో గెలుపొందుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ మహిళా అధ్యక్షు రాలు మట్టపల్లి కాలమ్మ, వెంకన ్న, యూత్ అధ్యక్షులు పంజాల సంతోష్, మాజీ వార్డు మెంబర్ వీరబోయిన పద్మ లింగయ్య, తీగల శ్రీను, జక్కుల వెంకన్న, పులి ముత్తయ్య, జటంగి మహేష్, గుండగాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రిలలో భక్తుల రద్దీ











## సౌకర్యాలు లేక ఇక్కట్లు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. శనివారం నుంచి వరుస సెలవులు మూడు రోజులపాటు సెలవులు ఉండడంతో భక్తులు యాదాద్రికి అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో శనివారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి పరిసర ప్రాంతాలలో కళ్యాణకట్ట సత్యనారాయణ వ్రత మండపం నిత్య కళ్యాణం స్వామివారి పరిసర ప్రాంతాలలో భక్తులతో కిక్కిరిసిపోయాయి. అయితే స్వామివారి సర్వదర్శనానికి సుమారు గంట నుంచి రెండు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతున్నట్టుగా భక్తులు తెలిపారు. రానున్న మూడు రోజులు భక్తుల తాకిడి ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున ఆలయ అధికారులు భక్తులకు సౌకర్యార్థం స్వామివారి దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా తాగునీరు ఏర్పాట్లు చేయవలసిందిగా భక్తులు కోరుతున్నారు.

### బ్యాటరీతో నడిచే వాహనాలు లేకపోవంతో భక్తులు ఇక్కట్లు

ఆలయానికి వచ్చే భక్తులకు కొండపైన గల బస్టాండ్ నుండి స్వామివారి తూర్పు రాజగోపురం వరకు వృద్ధులను, దివ్యాంగులను స్వామివారి దర్శనానికి వెళ్ళుటకు నడవడానికి వీలులేని వారిని బ్యాటరీ వెహికల్స్‌లో తీసుకోవెళ్ళుట కోసం డోనర్స్ నుండి ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలను ప్రస్తుం నడవట్లేదని, కేవలం ఒక్క బ్యాటరీ వెహికల్ మాత్రమే ఉండడంతో బ్యాటరీ వెహికల్స్ లేక దివ్యాంగులు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులను భక్తులు కోరుతూ వీలైనంత తొందరగా ఆ వాహనాలను మళ్లీ రిపేర్ చేసి భక్తుల సౌకర్యార్థం కొండపైన ఉంచవలసిందిగా కోరుతున్నారు. రానున్న ఎండాకాలం సెలవులు, ఈ మూడు రోజులు వరుస సెలవులు ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున కొండపైకి వచ్చే వృద్ధులకు, దివ్యాంగులకు సౌకర్యార్థంగా అతి త్వరగా బ్యాటరీ వెహికల్స్‌ని అందుబాటులో తేవలసిందిగా ఆలయ అధికారులు కోరుతున్న భక్తులు..

# ప్రతి నీటిబొట్టును ఒడిసి పడదాం

## భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం



**చండూరు రూరల్23మార్చి,ప్రభాతవార్త:** భూగర్భ జలమట్టం రోజురోజుకూ పడిపోతున్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలి.లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా నీటి వనరులను పెంచుకోవాలి.బోరుబావుల తవ్వకాలు నిబంధనల మేరకు చేపట్టాలి. ముందుగా రెవెన్యూ అధికారులకు ధరఖాస్తు చేసుకోవాలి.వారు పరిశీలించి అనుమంతించాకే బోరు ఏర్పాటు చేసుకోవాలి.ఇందుకు విరుద్ధంగా విచ్చలవిడిగా బోరుబావుల తవ్వకాలు చేపడుతూ వాల్టా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. నిబంధనల ప్రకారం బోరుబావి ఏర్పాటుకు రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి.అంతేకాకుండా బోరుకు బోరుకు మధ్య 250 మీటర్ల దూరం ఉండాలి.జిల్లాలోని చండూరు మండలంలో ఈ నిబంధనలు ఏవీ అమలుకు నోచుకోవడంలేదు.మండలంలోని వివిధ గ్రామాలలో పది మీటర్ల దూరంలో రెండు,మూడేసి బోర్లు ఉండటం గమనార్హం.బోరుకు బోరుకూ మధ్య దూరం పాటించకపోవడంతో రైతులు పొలాలో బోర్లు వేస్తుంటే నీరు పడటం లేదు.వీటిని నియంత్రించాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉందనే ఆరోపణలు ఉన్నాయి.మండలంలోని పలు గ్రామాల ప్రజలు నీటికోసం తంటాలు పడుతున్నారు. తాగునీటికోసం ట్యాంకర్ల చుట్టూ తిరుగుతున్నారు ఇందిలా ఉండగా ప్రభుత్వం 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తుండ టంతో వ్యవసాయ క్షేత్రాలలో నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. నీటి వినియోగంలో అప్రమత్తత పాటించకపోతే భవిష్యత్తులో ముప్పుతప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు.నీటిని పొదుపుగా వాడుకోవాలి. వర్షపు నీటిని రక్షించేలా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. చెక్‌డ్యాంల నిర్మాణ ద్వారా కూడా నీటిని సంరక్షించుకున్న వారము అవుతాము. ఎక్కువ నీటి వినియోగం ఉన్న కుంటలను కాకుండా డ్రిప్ ,తుంపర్ల సేధ్యం ద్వారా సాగయ్యే పంటలపై దృష్టి సారిస్తే సంరక్షణ సాధ్యమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.లేకపోతే మున్ముందు తీవ్రమైన పరిస్థితులు రావచ్చు .రాబోయే కాలంలో దీనిని నివారించడానికి నీటి సంరక్షణ చాలా ముఖ్యం అని ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఫంక్షన్‌హాల్ అడ్రస్ అడిగి బాలుడి కిడ్నాప్ చేసిన దుండగులు

### హైద్రాబాద్ ఎంజీబీఎస్‌లో వదిలేసిన దుండగులు

**మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త :** ఫంక్షన్‌హాల్ అడ్రస్ అడిగి ఓ బాలున్ని కిడ్నాప్ చేసి కారులో ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం మిర్యాలగూడ పట్టణంలో కలకలం రేపింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని విరగని లక్ష్మణ్ నివాసం ఉంటున్నారు. మిర్యాలగూడ మండల అంధ్రజ్యోతి రిపోర్టర్, చిత్రకారునిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో సుమారు ఉదయం 6గంటల ప్రాంతంలో వాకింగ్ అని అయన కుమారుడు ద్వారాకనాథ్ ఇంటి నుండి బయటకు వెళ్లాడు. ఫంక్షన్‌హాల్ అడ్రస్ అడిగిన దుండగులు అ బాలున్ని కారులో కిడ్నాప్ చేసి హైద్రాబాద్ ఎంజీబిస్ వరకు తీసుకెళ్లి వదిలేంద్రు. అక్కడ ఉన్నవారు గమనించి వాటర్ తాపించారు. తేరుకున్నాక తల్లికి ఫోన్ చేసి వివరించారు. ద్వారకానాథ్ వద్దకు లక్ష్మణ్ స్నేహితులతో కలిసి హైద్రాబాద్ వెళ్లారు. తిరిగొచ్చాక పోలీసులకు ఫిరాక్టర్లు రావడంతో చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని తమ దృష్టికి తీసుకరావాలన్నారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకొని ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి లాభాలపేక్ష లేకుండా మద్దతు ధరకు అదనంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రైతులు పరిస్థితి అర్థం చేసుకొని మిల్లర్లకు సహకరించాలన్నారు.

## ఎంజియులో జాతీయ స్థాయి సెమినార్



**నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త**

వమాత్మాగాంధి విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో "ఇంధన పదార్థాల అభివృద్ధి తీరుతెన్నులు" అనే అంశంపై నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్ కరపత్రాన్ని శనివారం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి శివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఇంధన అవసరాల దృష్ట్యా సహజ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాబోవు రోజుల్లో సిలికాన్, జీవ ఇంధనాలు, వ్యర్థాల నుండ ఇంధనం , వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ ప్రగతిని సగటు ఇంధన వినియోగం ఒక సూచిగా పరిగణిస్తున్న దరిమెల భారత దేశంలో ఇంధన అవసరాలపై పరిశోధనకు అవకాశాలు ఆవశ్యకత ఉందని సూచించారు.అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశంపై జరగబోవు సెమినార్లో జాతీయ స్థాయిలో భౌతిక శాస్త్రం మరియు ఎలక్ట్రిక్ ఒలక్ట్రానిక్ రంగాలలో నిపుణులు పరిశోధన పత్రాలు సమర్పించి ప్రసంగించనున్నట్లు తెలిపారు.సెమినార్లో పేర్ల నమోదు ఇతర వివరాల కొరకు డా॥కే.సత్తిరెడ్డి ని 8500353678 నెంబర్‌పై సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో అధికారులు అధ్యాపకులు అలువాల రవి, కొప్పుల అంజిరెడ్డి, ప్రేమ్ సాగర్, కె.సత్తిరెడ్డి, భిక్షమయ్య, రమేష్, మద్దిలేటి, వెంకటరమణారెడ్డి, మాధురి, రూప, శాంతకుమారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**పెన్‌పహాడ్, 23మార్చి, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ టి.వెంకట్‌రావు శనివారం ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలోనికి ఎవరుకూడా సెల్‌ఫోన్‌లు తీసుకెళ్లవద్దని,విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.విద్యార్థులు మాస్ కాపియింగ్‌కు పాల్పడకుండా పరీక్షలు రాసుకోవాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సిసి కెమెరాలు పని చేసేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినట్లు,జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలకు 67మంది ఏర్పాటు చేసి ఇంకా మూడ పరీక్షలను జాగ్రత్తతగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.145,146,147 పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. అనంతరం వైద్యశిభిరాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చీఫ్‌సూపరిండెంట్ డిఎస్ వెంకటయ్య,డివో డి.వెంకన్న,తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి,ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఎంఈవో నకిరేకంటి రవి,ఎస్ఐ పెరిక రవీందర్,పంచాయతీ కార్యదర్శి శివ నాయక్, పరీక్షా కేంద్రం సూపర్వైజర్లు, ఇన్విజిలేటర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కిరణ్ మృతి కార్మిక రంగానికి తీరని లోటు

### - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్

నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త

ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటి నాయకులు, ఆటోయూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కిరణ్ క్యాన్సర్‌తో బాధపడుతూ రెండు రోజుల క్రితం అకస్మికంగా మృతిచెందడం కార్మిక రంగానికి తీరనిలోటని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు. శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద కామ్రేడ్ కిరణ్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా మాట్లాడుతూ హైద్రాబాద్‌లో కార్మిక రంగం ఆటోయూనియన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రగతినగర్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే దాకా పోరాడారని, ఆ పోరాటంలో కిరణ్ పాత్ర అమోఘమని, ఆ పోరాటం ఫలితం వల్లనే అనేక మంది పేదలకు ఇండ్లు వచ్చాయని పేర్కొన్నారు. అతని మరణం పార్టీకి, కార్మిక రంగానికి తీరనిలోటని అన్నారు. కిరణ్ ఆశయాలతో



ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, కృష్ణయ్య, జానీ, బాలసామి, లక్ష్మి, పావని, కోటమ్మ, కావ్య, కర్ణాకర్ తది తరులున్నారు.

## కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 ప్రభాతవార్త

దివంగత కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మాలోతు చందర్‌రావు, పివైఎల్ జిల్లా కార్యదర్శి ధరావత్ రవిలు అన్నారు. హుజూర్‌నగర్‌లోని శ్రామికభవన్‌లో పిడిఎస్‌యు, పివైఎల్‌ల ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీకి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి అమరులయ్యారన్నారు. నేడు దేశంలో స్వదేశీ పాలకులే దేశ సంపదను కార్పోరేట్ శక్తులలో పెడుతున్నారని అన్నారు. మరొకవైపు దేశంలో బిజెపి పాలనలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయికరణ నేపథ్యంలో నూతన విద్యావిధానం -2020 తీసుకు వచ్చారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రశ్నించే గొంతులపై దేశ ద్రోహ చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలో సిఏఏ చట్టం తీసుకు వచ్చారని, మోడీ మతోన్మాద, విద్య, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో యువత నేడుపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30వరకు కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు సింహాద్రి, ఉదయ్, శ్రీను, సంతోష్, మోహన్, వెంకన్న, సిద్దు, సైదులు, మహేష్ పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈఓ కే.నారాయణ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మ్యాథమెటిక్స్(గణితం) జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను డీఈవో కె.నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సిబ్బంది ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా ఆలేటి నాగరాజు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఆలేటి నాగరాజు నియమితులయ్యారు. మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా భాజపా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి కార్యక్రమాలపూఐ ప్రజల పక్షాన పోరాడుతానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంల శ్రీధర్ రెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, గంగారపు నరేష్, దండు ఉపేందర్, తొడిగల సురేందర్ రెడ్డి, పాశం కృష్ణారెడ్డి, సుల్తాన్, మహేందర్, సతీష్, మల్లం కృష్ణ, భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్, పూర్మ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీరకాయల మధు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా యదాద్రి భువనగిరి సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు మారబోయిన దేవరాజు, దామెర నరసింహ, జివిలికపల్లి పాండు, జివిలికపల్లి గణేష్, రేగు పాండు, మారబోయిన నర్సింలు, బీరకాయల పరిశ్రమలు, బీరకాయలు పోషయ్య, ఎండి.జాంగిర్, మారవైన భాస్కర్, సిద్ధుల కుమారస్వామి, వడ్డబోయిన వెంకటేష్, నాంపల్లి ఇస్తారీ, ఆర్.మల్లేష్, బి.నర్సింలు, మర్రి కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లెల్ల చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ కార్యదర్శి

ఆలేరు ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర సెక్రటేరియల్ అంబేద్కర్ భవనంలో మర్యాదపూర్వకంగా శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..



## ఘనంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మార్చి 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవ కార్య క్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

రామన్నపేట, మార్చి23 ప్రభాతవార్త



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన నిరుపేద అయిన జెల్లా అండాలు గతకొంత కాలంగా అనారోగ్య కారణాలతో బాదపడ్తూ శుక్రవారం మృతిచెందింది. గ్రామంలోని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ శనివారం తక్షణ సాయంగా బాదిత కుటుంబానికి 10వేల రూపాయలను అందించారు. బాదిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి గోగు సత్తయ్య, మాజీ సర్పంచి గంపల రామచంద్రారెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కడారి దేవుడు, రచ్చ అనంద్, జెల్లా యాదగిరి, జెల్లా శ్రీనివాస్, కందగట్ల రాహుల్, జెల్లా రఘురాములు, కోడి పాండు, బొడ్డుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకన్నా రక్తదానం గొప్పది

రామన్నపేట, మార్చి23 ప్రభాతవార్త



అన్ని దానాల్లోకన్నా రక్తదానం గొప్పదని లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. స్దానిక హిందూ కళాశాలలో శనివారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మెఘారక్తదాన శిభిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18సంవత్సరాలు దాటిన వ్యక్తులు రక్తదానం చేయవచ్చని, ప్రమాదస్దితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడానికి రక్తదానం అవసరమన్నారు. లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సామాజిక, సేవా కార్యక్రమాల్లో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గాలయ్య, సూర్యనారాయణ, గోవర్ధనాచారి, భాస్కర్‌రావు, గుత్తా నర్సిరెడ్డి, ఎస్.ఐ మల్లయ్య, ఏ.ఎస్.ఐ సుందరం, అనంతరెడ్డి, యాదిగిరిరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్

నూతనకల్,23మార్చి,ప్రభాతవార్త:

మడల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన కొమ్ము శ్రీనివాస్ శనివారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగర్‌గారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా హైద్రాబాద్‌లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

